అనుదినం... జనస్వరం


నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శుక్రవారం 10-03-2023

సంపుటి : 09 | సంచిక : 68 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు | వెల : 6.50

నేపాల్ కొత్త అధ్యక్షుడిగా రామ్‌చంద్ర పౌడెల్



ఖాట్మండు: నేపాల్ కొత్త అధ్యక్షుడిగా రామ్ చంద్ర పౌడెల్ ఎన్నికయ్యారు. నేపాలీ కాంగ్రెస్‌కు చెందిన 78 ఏండ్ల పౌడెల్‌కు 33,702 ఎలక్టోరల్ ఓట్లు (64 శాతం)లభించగా, ఆయన ప్రత్యర్థి సీపీఎన్(యుఎంఎల్)కు చెందిన సుభాష్ చంద్ర నెంబ్‌వాంగ్‌కు 18,518 ఓట్లు (35.23 శాతం) లభించాయి. దీంతో పౌడెల్ ఎన్నికైనట్లు నేపాల్ ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. ఎలక్టోరల్ కాలేజీలో మొత్తం 882 మంది ...5లో

మోటార్లకు మీటర్లే కాదు...

మోటార్ల దగ్గర మీటర్లు పెట్టాలని మోడీ సర్కారు 2022 సవరణ ప్రతిపాదనల్లో పేర్కొంది. మొదట మీటర్లు పెట్టించడం, ఆ తర్వాత చార్జీలు వడ్డించడం ఈ సవరణ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం.

మొత్తం కార్పొరేట్లకే

ప్రజల్ని లూటీ చేసే విద్యుత్ సవరణ బిల్లు

- సెలెక్ట్ కమిటీలో ఉన్నా...మెడపై వేలాడే కత్తే
- సామాన్యుల పోరాటాలే పరిష్కారాలు

ఢిల్లీ రైతాంగ ఉద్యమం తర్వాత మళ్ళీ ఆ స్థాయిలో రావల్సింది విద్యుత్ ఉద్యమమే. మోడీ సర్కార్ తెచ్చిన మూడు వ్యవసాయ నల్లచట్టాల మోసం రైతాంగానికి అర్థమై, రోడ్లపైకి వచ్చారు. ఇప్పుడు సామాన్యుడికి సైతం అర్థం కావల్సింది విద్యుత్ చట్టమే. మనిషి బతకాలంటే శ్వాస తర్వాత మళ్లీ అవసరమైంది కరెంటే. కొన్ని చోట్ల ఆ శ్వాస పీల్చడానికీ కరెంటే అవసరం. ఇప్పుడు మోడీ సర్కార్ ఆ కరెంటునే కార్పొరేట్లకు కట్టబెట్టి, ప్రయివేటు 'దందా'కు కుట్రలు చేస్తున్నది. కేవలం విద్యుత్ ఉద్యోగులు మాత్రమే ఈ కుట్రల్ని ఛేదించ లేరు. సామాన్యుడు చేయి కలపాలి. అలా జరగా లంటే ముందు 'తనకు' ఏం నష్టం జరుగుతుందో తెలియాల్సిందే.

రాష్ట్రంలో 27.3 లక్షల మంది వ్యవసాయ వినియోగదారులు 10.591 మిలియన్ యూనిట్ల ఉచిత విద్యుత్‌ను వాడుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనికి రూ.8,970.57 కోట్లు సబ్సిడీగా చెల్లిస్తున్నది. మోటర్ల దగ్గర మీటర్లు పెడితే ఆ భారం మొత్తం రైతులే భరించాల్సి ఉంటుంది.

ఎస్ఎస్ఆర్ శాస్త్రి

కార్పొరేట్లకు ఇలా...: 2003 విద్యుత్ చట్టమే ప్రయివేటుకు పెద్దపీట వేసేందుకు చేయబడింది. ఇప్పుడు కేంద్రంలోని మోడీ సర్కారు కరెంటును పూర్తిగా కార్పొ రేట్లకు కట్టబెట్టేందుకు విద్యుత్ సవరణ చట్టం-2022 తెచ్చింది. ప్రభుత్వరంగంలో ఉన్న విద్యుత్ సంస్థలన్నీ తమ ఆస్తులకు అద్దెలు వసూలు చేసుకోవడానికే పరిమితం అవుతాయి. ఆ ఆస్తుల్ని కార్పొరేట్లు స్వాధీనం చేసుకొని విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ సహా అన్ని బాధ్యతల్ని పూర్తిగా వారే నిర్వహిస్తారు. కరెంటు బిల్లులు, యూనిట్ రేట్ల నిర్ణయం కూడా వారిదే. భారం భరించాల్సింది మాత్రం సామాన్యులే.

CPIM జన చైతన్య యాత్ర

రాష్ట్రాల అధికారాలు గుంజుకొనుడే..: 2003 విద్యుత్ చట్టం ప్రకారం కరెంటు అంశం కేంద్రం అజమాయిషీలో రాష్ట్రాల పరిధిలోనిది. కరెంటు చార్జీల నిర్ణయం కోసం నియంత్రణ మండళ్ల (ఈఆర్సీ) ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వాలకే వదిలేశారు. మోడీ సర్కారు ప్రతిపాదించిన 2022 సవరణ బిల్లులో ఆ అధికారాన్ని రాష్ట్రాల నుంచి లాగేసుకొని, ఈఆర్సీ చైర్మెన్లను తామే నియమిస్తామని సవరణ చేసుకుంది. ఈ ప్రభావం రాష్ట్రంలో రైతులు, ఎస్సీ, ఎస్టీ కాలనీలు, రజకులు, క్షౌరవృత్తిదారులు



ఉద్యోగులే ఆపారు

ఇప్పటి వరకు ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందకుండా విద్యుత్ ఉద్యోగులే ఆపగలిగారు. అనేక ఆందోళనల ద్వారా తమ నిరసనలు తెలిపారు. గత ఏడాది ఆగస్టులో ఈ బిల్లును మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టే ప్రయత్నం చేసినప్పుడు దేశంలోని 27 లక్షల మంది విద్యుత్ ఉద్యోగులు సామూహికంగా సమ్మెలోకి వెళ్లి కేంద్రాన్ని హెచ్చరించారు. ప్రతిపక్షపార్టీలు పార్లమెంటును స్తంభింప చేశాయి. మరో గత్యంతరం లేక మోడీ ప్రభుత్వం ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపింది. అయినా ఈ బిల్లు ప్రజల మెడపై వేలాడుతున్న కత్తే. దాన్ని ఒడిసిపట్టి, యుద్ధానికి సిద్ధం కావల్సింది ప్రజలే!

పంపిణీ ప్రయివేటుకు

మోడీ సర్కారు ప్రతిపాదించిన సవరణల ప్రకారం ఒక ప్రాంతంలో ఒకే విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) ఉండరాదు. ఆ పరిధిలో ఎన్నయినా ప్రయివేటు పంపిణీ సంస్థలు ఉండొచ్చు. అవన్నీ ఇప్పటి వరకు ప్రభుత్వరంగంలో నిర్మాణమైన సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫారాలు, కరెంటు లైన్లు, స్తంబాలకు నామమాత్రంగా అద్దె చెల్లించి లేదా పూర్తి ఉచితంగా తమ వినియోగదారులకు కరెంటును సరఫరా చేసుకోవచ్చు. ఫలితంగా ఇప్పటి వరకు పెద్ద వినియోగదారుల నుంచి పేద, మధ్య తరగతి ప్రజలకు క్రాస్ సబ్సిడీ పేరుతో బదిలీ అవుతున్న సొమ్ము కార్పొరేట్ల జేబుల్లోకి వెళ్లిపోతుంది. మళ్ళీ అంతిమంగా పేదలపై టారిఫ్ భారం పెరుగుతుంది.

వివరాలు 5లో..

అవి మోడీ సమన్లు

ఈడీ, సీబీఐ, ఐటీ తోలుబొమ్మలు



- బీజేపీలో చేరితే పునీతులా?
- రాజకీయ దురుద్దేశ్యంతోనే ప్రతిపక్షాలపై దాడులు
- ఎమ్మెల్సీ కవితనూ అలాగే బెదిరిస్తున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎమ్మెల్సీ కవితకు వచ్చింది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లు కాదనీ, అవి మోడీ సమన్లని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కే తారకరామారావు ఎద్దేవా చేశారు. కేవలం రాజకీయ దురుద్దేశ్యంతోనే ప్రతిపక్షనాయకులపై నరేంద్రమోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తున్నదని విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత న్యాయపోరాటానికి బీఆర్ఎస్ పూర్తి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ నేతలు ఎవరూ భయపడబోరని తేల్చిచెప్పారు. గురువారంనాడాయన హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ జాతీయ ...5లో

4 లక్షల ఎకరాలకు

పోడు పట్టాలు

ఇంటి నిర్మాణం కోసం గృహలక్ష్మి

- ఏప్రిల్ 14న అంబేద్కర్ విగ్రహావిష్కరణ...భారీ జనసమీకరణ
- ఉమ్మడి రాష్ట్రంలో ఇండ్లు నిర్మించుకున్న పేదల అప్పు మాఫీ
- రెండో విడత దళిత బంధుకు నిర్ణయం
- ఏప్రిల్‌లో రెండో విడత గొర్రెల పంపిణీ
- కాశీ, శబరిమలలో వసతి గృహాల నిర్మాణం
- రాష్ట్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్


రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. గురువారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పేదల ఇంటి నిర్మాణం కోసం గృహలక్ష్మి పథకాన్ని ప్రకటించింది. దళితబంధు, పోడు భూముల పట్టాల పంపిణీ, జీవో 58,59, అంబేద్కర్ విగ్రహావిష్కరణ, కాశీ, శబరిమలలో రాష్ట్ర ప్రభుత్వ వసతి గృహాలను నిర్మించాలని నిర్ణయించింది. అనంతరం రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాలను మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, వి శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీ



శంబీపూర్ రాజు, పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మెన్ రవీందర్‌సింగ్‌తో కలిసి ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మీడియాకు వివరించారు.

ఇండ్లు లేని పేదల కోసం కొత్త పథకం

రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం 'గృహలక్ష్మి పథకం'లో నాలుగు లక్షల మందికి రూ. 3 లక్షల చొప్పున ఆర్థికసాయమందిస్తుందన్నారు. సొంత జాగా ఉండి ఇండ్లు కట్టుకునే వారి కోసం తీసుకొచ్చిన ఈ పథకాన్ని ఆ ఇంటి ఇల్లాలు పేరుతోనే మంజూరు చేస్తామన్నారు. తొలి విడుతలో 4లక్షల మంది లబ్దిదారులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఒక్కో నియోజకవర్గానికి మూడువేల చొప్పున 119 నియోజకవర్గాల్లో ...2లో



నిన్న సీబీఐ..నేడు ఈడీ

మనీశ్ సిసోడియా అరెస్టు

- మనీలాండరింగ్ ఆరోపణలపై అదుపులోకి తీసుకున్న ఈడీ
- బెయిల్ విచారణకు ముందురోజే ఘటన



న్యూఢిల్లీ : ఆమాద్మీ పార్టీ (ఆప్) సీనియర్ నాయకుడు, ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను మరొక కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ అరెస్టు చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలపై ఈడీ అధికారులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో సీబీఐ కోర్టులో ఆయన బెయిల్ పిటిషన్‌పై నేడు (శుక్రవారం) విచారణ జరగనున్నది. దీనికి ముందు రోజే ఈడీ ఆయనను అరెస్టు చేయడం గమనార్హం. కొత్త లిక్కర్ పాలసీకి సంబంధించి మనీలాండరింగ్ ఆరోపణలపై రెండు రోజుల పాటు మనీశ్ సిసోడియాను ఈడీ విచారించింది. అనంతరం ఆయనను అరెస్టు చేసింది. సీబీఐ కోర్టు నుంచి మనీశ్ సిసోడియా బెయిల్‌ను కోరుతున్న తరుణంలో ఇప్పుడు ఈడీ అరెస్టు చేయడంతో పరిస్థితులు ఆయనకు సంక్లిష్టంగా మారాయి. ఈడీ ఆయనను నేడు (శుక్రవారం) కోర్టులో ప్రవేశపెట్టనున్నది. ఇదే రోజు ...5లో

ఏ విచారణనైనా ధైర్యంగా ఎదుర్కొంటా

నా వైపు సత్యం, న్యాయం, ధర్మం ఉన్నాయి



- తెలంగాణలో ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర
- 'వన్ నేషన్.. వన్ ఫ్రెండ్' సర్కార్ వద్దని పిలుపు
- 27 ఏండ్లుగా కోల్డ్ స్టోరేజ్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు : కవిత

న్యూఢిల్లీ :ఏ విచారణనైనా ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె కవిత అన్నారు. ఈడీ, సీబీఐ ఏ దర్యాప్తు సంస్థలు పిలిచినా విచారణకు హాజరవుతానని చెప్పారు. 'ఎన్నికల నేపథ్యంలో మా పార్టీ నేతలను భయభ్రాంతులకు గురిచేయడమే బీజేపీ లక్ష్యం. మా వైపు సత్యం, ధర్మం, న్యాయం ఉన్నాయి. ఏ విచారణనైనా ధైర్యంగా ఎదుర్కొంటాం' అని కవిత అన్నారు. 'యతో ధర్మహా... తతో జయహా' అన్న గాంధారి మాటలకు అనుగుణంగా ధర్మమే గెలుస్తుందని చెప్పారు. జైలులో పుట్టిన కృష్ణుడు, అజ్ఞాత వాసంతో అర్జునుడు, వనవాసం తర్వాత శ్రీరాముడు మరింత శక్తివంతులయ్యారని గుర్తు చేశారు. కేంద్రం తాము భగవంతుడికన్నా బలవంతులమనీ, ఈడీ, ...5లో

నేడు జంతర్ మంతర్‌లో కవిత దీక్ష

వివరాలు 9లో..

కేసీఆర్‌పై కోపంతో బీజేపీ వైపు చూస్తే..

పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టే..

- కరీంనగర్ గడ్డపై రాష్ట్రాన్ని ఇస్తామని చెప్పిన చరిత్ర కాంగ్రెస్‌ది
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- యాత్ర ఫర్ ఛేంజ్‌లో భాగంగా కరీంనగర్‌లో బహిరంగసభ
- కాంగ్రెస్‌ది ఛత్తీస్‌గఢ్ మోడల్ : ఆ రాష్ట్ర సీఎం భూపేష్ భగేల్
- వేలాదిగా తరలొచ్చిన జనం.. కిక్కిరిసిన అంబేద్కర్ స్టేడియం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

'కేసీఆర్‌పై కోపంతో బీజేపీ వైపు చూస్తే.. పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టే అవుతుంది. గుజరాత్ మోడల్ కావాలో.. ఛత్తీస్‌గఢ్ మోడల్ కావాలో విజ్ఞులు ఆలోచించాలి. తెలంగాణ మోడల్ కావాలో.. ఛత్తీస్‌గఢ్ మోడల్ కావాలో ఆలోచన చేయాలి. ఎవరి చేతిలో పెడితే తెలంగాణ అభివృద్ధి చెందుతుందో నిర్ణయించుకోవాలి' అని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ...2లో



ప్రజలు మౌనం వీడాలి...లేదంటే అంతా నష్టమే

స్వతంత్ర సంస్థల పరిరక్షణకు ప్రజా ఉద్యమం చేపట్టాలి

- ఎస్వీకే వెబినార్‌లో జస్టిస్ నాగమోహన్‌దాస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీబీఐ, ఈడీ వంటి సంస్థలు స్వతంత్రంగా పని చేయకుండా ప్రభుత్వాలు తమకు అనుకూలంగా మార్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నాల నుంచి వాటిని కాపాడుకోవాలని కర్ణాటక హైకోర్టు రిటైర్డ్ జడ్జి నాగమోహన్ దాస్ పిలుపునిచ్చారు. ప్రజలు మౌనం వీడాలని, లేకపోతే అంతా నష్టపోతారని హెచ్చరించారు. రాజ్యాంగం, స్వతంత్ర సంస్థల పరిరక్షణ కోసం ప్రజా ఉద్యమం అవసరమని అభిప్రాయపడ్డారు. ఎన్నికల సంఘంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో 'దృఢమైన రాజ్యాంగ సంస్థలు - నేటి ఆవశ్యకత' అనే అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్ సమన్వయకర్తగా నిర్వహించిన వెబినార్‌లో ఆయన ప్రసంగించారు. పాలనా వ్యవస్థ, శాసనవ్యవస్థలపై ప్రజలకు విశ్వాసం పోయిందని వ్యాఖ్యానించారు. న్యాయవ్యవస్థపై ఉన్న కొద్ది విశ్వాసం సన్నగిల్లకముందే ప్రజా అనుకూలంగా, క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. రాజకీయ కారణాలతో సుప్రీంకోర్టు సిఫారసులను సైతం అమలు చేయకుండా ఆలస్యం చేస్తున్నారని గుర్తుచేశారు. కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యుల నియామకంపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై హర్షం వ్యక్తం చేస్తూ, మిగిలిన స్వతంత్ర సంస్థలను కూడా పరిరక్షించుకోవాల్సిన అవసరముందని తెలిపారు. కేంద్రం నోట్ల రద్దు, జీఎస్టీతో రాష్ట్రాలను ఆర్థికంగా



బలహీనపరుస్తూ, తానే ఆర్థిక కేంద్రంగా మారుతున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారులు, శ్రేయోభిలాషులుగా ఉండాల్సిన గవర్నర్లు రాజకీయ ప్రతినిధులుగా మారడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. 2018 నుంచి 2022 సంవత్సరం వరకు 537 మంది న్యాయమూర్తులను నియమిస్తే అందులో 79 శాతం అగ్రకులాల నుంచి, 11.7 శాతం ఓబీసీలు, 2.8 శాతం షెడ్యూల్డ్ కులాలు, 1.3 శాతం షెడ్యూల్డ్ తెగల నుంచి ఉన్నారని తెలిపారు. ఇది బహుళత్వ భారత సమాజాన్ని ఏ విధంగా ప్రతిబింబిస్తుందని ప్రశ్నించారు. స్వతంత్ర సంస్థల అధిపతులకు జవాబుదారీతనం ఉండాలని, సామాన్యుడికి చట్టబద్ధ, మానవ హక్కులు కాపాడబడాలని ఆకాంక్షించారు. దీని కోసం సుప్రీంకోర్టు మరింత చురుగ్గా వ్యవహరించాలని అభిప్రాయపడ్డారు. రిటైర్డ్ జడ్జీలు, ఉన్నతాధికారులను రాజ్యసభ సభ్యులు, ఇతర పోస్టుల్లో నియమిస్తున్న విషయంపై వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆయా పదవుల నియామకాలకు తగిన మార్గదర్శకాలుంటే ఇలాంటివి అరికట్టే వీలుంటుందని తెలిపారు. కొలీజియంకు కూడా మార్గదర్శకాలు అవసరమన్నారు.

మాణిక్‌రెడ్డిని గెలిపించాలి

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి



నవతెలంగాణ-మంచాల

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి ఉపాధ్యాయులను కోరారు. గురువారం రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మాణిక్‌రెడ్డి తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలన్నారు. ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. మండలిలో ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడే గొంతుక కావాలంటే మాణిక్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం టీఎస్‌యూటీఎఫ్‌తోనే సాధ్యం అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాణిక్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ...5లో

నవతెలంగాణ

బిజినెస్

గృహ రుణాలపై బిఒబి బంపర్ ఆఫర్



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా నూతన గృహ రుణ గ్రహీతలకు ఆకర్షణీయ ఆఫర్‌ను ప్రకటించింది. గృహ రుణాలపై వడ్డీ రేటును 40 బేసిస్ పాయింట్లు (0.40%) తగ్గించి 8.50గా నిర్ణయించినట్లు తెలిపింది. అదే విధంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ) రుణాలపై ప్రారంభ వడ్డీ రేటును 8.50గా ప్రకటించింది. ఈ రెండు ఆఫర్లు 2023 మార్చి 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయని స్పష్టం చేసింది. " నూతన ఈ వడ్డీ రేట్లు పరిశ్రమలోనే అతి తక్కువ.. వడ్డీ రేట్ల తగ్గింపునతో పాటు ఈ నెల చివరి వరకు గృహ రుణాలపై ప్రాసెసింగ్ ఫీజును 100 శాతం రద్దు చేస్తున్నాం. ఎంఎస్ఎంఇ రుణాలపై ప్రాసెసింగ్ ఫీజులో 50 శాతం రాయితీని కల్పిస్తున్నాం." అని బిఒబి తెలిపింది. నూతన గృహ రుణాల జారీపై మాత్రమే వడ్డీ రేటును తగ్గిస్తున్నట్లు తెలిపింది. అది కూడా రుణ గ్రహీతల సిబిల్ స్కోర్ ఆధారంగా అని పేర్కొంది. ప్రత్యేక కాల పరిమితి కింద ఈ రుణ ఆఫర్లను అందిస్తున్నామని బ్యాంక్ ఆఫ్ బరోడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ కె ఖురానా తెలిపారు. చౌక ధరల గృహాలను కొనుగోలు చేసే వారికి ఇదో మంచి అవకాశమన్నారు. ఎంఎస్ఎంఇలకు మద్దతును అందించే ఉద్దేశ్యంతో ఆ రంగానికి వడ్డీ రేట్లను తగ్గించామన్నారు. బిఒబి వాల్డ్ మొబైల్ బ్యాంకింగ్ యాప్ లేదా బ్యాంక్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునే గృహ రుణాలకు వేగంగా అనుమతులు ఇస్తోన్నట్లు తెలిపింది. లేదా తమ బ్యాంక్ శాఖలను సంప్రదించవచ్చని పేర్కొంది.

రూపాయి అస్థిరతపై సన్నద్ధంగా ఉండాలి

- ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్



ముంబయి : విదేశీ మారకపు మార్కెట్‌లో తలెత్తే అనివార్యమైన రూపాయి అస్థిరతను నిర్వహించడానికి సన్నద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ ఎం రాజేశ్వర్ రావు పేర్కొన్నారు. ముఖ్యంగా ఎటువంటి పరిమితులు లేకుండా దిగుమతి, ఎగుమతి కోసం రూపాయి కరెన్సీని ప్రోత్సహించడం ద్వారా అస్థిరతను ఎదుర్కోవచ్చన్నారు. గత జూలైలో ఎగుమతులను ప్రోత్సహించడం, దిగుమతులను సులభతరం చేయడం లక్ష్యంగా అంతర్జాతీయ వాణిజ్యాన్ని రూపాయల్లో స్థిరీకరించడానికి ఆర్‌బిఐ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు.

మూడు రోజుల లాభాలకు బ్రేక్

- సెన్సెక్స్ 542 పాయింట్ల పతనం



ముంబయి : వరుసగా మూడు రోజులు లాభాల్లో సాగిన దేశీయ స్టాక్ మార్కెట్ల పరుగుకు గురువారం తెర పడింది. అమెరికా సహా అన్ని దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు వడ్డీ రేట్లు పెంచనున్నాయనే సంకేతాలతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపారు. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ 542 పాయింట్లు లేదా 0.9 శాతం కోల్పోయి 59,806కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 165 పాయింట్లు తగ్గి 17,590 వద్ద ముగిసింది. బిఎస్ఇ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్స్ 0.55 శాతం చొప్పున తగ్గాయి. సెన్సెక్స్-30లో ఎంఅండ్ఎం 3 శాతం, రిలయన్స్ 2 శాతం చొప్పున అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. ఎన్‌టిపిసి షేర్ 0.50 శాతం పెరిగి రూ.179.75కు చేరింది. గడిచిన ఐదు సెషన్లలో ఈ సూచీ 5 శాతం రాణించింది. వడ్డీ రేట్ల పెంపు ఉండొచ్చని అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛీఫ్ జెరోమ్ పావెల్ ఇచ్చిన సంకేతాలు అంతర్జాతీయ మార్కెట్లను ప్రభావితం చేశాయి. దీంతో అమెరికా సహా ఇతర కేంద్ర బ్యాంకులు మరోసారి వడ్డీ రేట్లు పెంచుతాయనే అంచనాల నేపథ్యంలో పలు దేశాల మార్కెట్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

లింగ సమానత్వంపై అవగాహన

- రత్న దీప్‌లో ప్యానెల్ చర్చ



హైదరాబాద్ : మూడు దశాబ్దాలు పైగా రిటైల్ రంగంలో ఉన్న రత్నదీప్‌లో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని 8, 9 తేదిల్లో ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగ సమానత్వం నిబద్ధతపై అవగాహన కల్పించినట్లు ఆ సంస్థ పేర్కొంది. సికింద్రాబాద్ విక్రంపురిలోని సంస్థ కార్పోరేట్ కార్యాలయంలో ప్రత్యేక ప్యానెల్ చర్చను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. స్త్రీలు సమానత్వానికి మూలమని రత్నదీప్ ఎండి సందీప్ అగర్వాల్ పేర్కొన్నారు.

ఎస్‌బీఐ శాఖ మార్పు



హైదరాబాద్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సైఫాబాద్ పరిదిలోని తన బెల్లా విస్టాలోని శాఖను వేరే భవనంలోకి మార్చినట్లు తెలిపింది. ఈ శాఖను రాజ్ భవన్ రోడ్‌లోని బెల్వెడర్ బిల్డింగ్‌లో ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. దీన్ని ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ సిజిఎం అమిత్ జింగ్రాన్ లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు దేబాశిష్ మిత్రా, ఆర్ బాలానంద్, రోహిత్ కుమార్, సివి రఘురామ్ పాల్గొన్నారు.

ఇంటర్ హాల్‌టికెట్లు వెబ్‌సైట్‌లో ఉంచాలి

- ఇంటర్ బోర్డుకు బీసీ సంఘాల వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ విద్యార్థుల హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు పరీక్షల నియంత్రణాధికారి జయప్రదబాయిని గురువారం హైదరాబాద్‌లో బీసీ సంఘాల ప్రతినిధులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈనెల 15వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. తక్షణమే ఇంటర్ బోర్డు అధికారులు విద్యార్థులకు అందుబాటులో హాల్‌టికెట్లను ఉంచాలని కోరారు. కాలేజీలతో సంబంధం లేకుండా వెబ్‌సైట్‌లో ఉంచాలని తెలిపారు.

ఫీజులు చెల్లించడం లేదనే సాకు చూపించి కార్పొరేట్ కాలేజీలు విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఫీజు కట్టిన వారికి హాల్‌టికెట్లు ఇస్తూ ఫీజు కట్టని వారికి నిరకారిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటర్ బోర్డు అధికారులు తక్షణమే స్పందించిక పోతే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదముందని తెలిపారు. శుక్రవారం నుంచి హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాతామని జయప్రదబాయి హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

కాలేజీలతో సంబంధం లేకుండా వాటిని డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరుకావొచ్చని సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ప్రతినిధి బృందంలో తాటికొండ విక్రం, గొడుగు మహేష్ యాదవ్, కనకాల శ్యాంకుర్మ, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, సాయితేజ్, ఇంద్రం తదితరులున్నారు.

4 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు

(మొదటిపేజీ తరువాయి)

ఇండ్లు నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు. లబ్దిదారులకు మూడు లక్షల రూపాయాలను ఒక్కో దఫాలో లక్ష రూపాయల చొప్పున ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. లబ్దిదారుడు తన ఇంటిని తనకు నచ్చిన విధంగా కట్టుకునే విధంగా నిబంధనలను సులభతరం చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. ఈ పథకానికి రూ.12వేలకోట్లు ఖర్చవుతాయనీ, బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించినట్టు వివరించారు. గత కాంగ్రెస్, తెలుగుదేశం హయాంలో ఇచ్చిన రూ.40వేలు, రూ.60వేలల్లో అప్పులు ఉండేవనీ, గతంలో అప్పులన్నీ మాఫీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. దాదాపు రూ.4వేలకోట్లు పేదలపై అప్పులుంటే, ఆ అప్పులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు.

పండుగలా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని (ఏప్రిల్ 14న) 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టు హరీశ్‌రావు వెల్లడించారు. నక్లెస్‌రోడ్‌లో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దళిత బిడ్డలను హైదరాబాద్‌కు పిలిపించి.. లక్షలాది మంది మధ్య అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహిస్తామని చెప్పారు.

రెండో విడతలో 1.30 లక్షల మందికి 'దళితబంధు'

సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకాన్ని కొనసాగించనున్నట్టు మంత్రి తెలిపారు. రెండో విడతలో 1.30లక్షల మందికి దళితబంధు ఇస్తామన్నారు. ఇప్పటికే తొలి విడతలో పలు నియోజకవర్గాల్లోని లబ్దిదారులకు యూనిట్లు అందజేయగా...త్వరలో రెండో విడత ప్రక్రియను చేపట్టనున్నట్టు ప్రకటించారు. దీనికి సంబంధించి వెంటనే అమలు ప్రక్రియ ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశించినట్టు తెలిపారు. దళితబంధు పథకం ఆగస్టు 16, 2021న ప్రారంభమైందనీ, ప్రతియేటా అదే రోజు వేడుకలను నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్టు చెప్పారు. ఒక్కో నియోజకవర్గానికి 1,100 మందికి దళితబంధును రెండో విడతలో అందించనున్నట్టు తెలిపారు.

పోడు రైతులకు శుభవార్త

పోడుసాగుదార్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో నాలుగులక్షల ఎకరాల పోడు భూములకు సంబంధించి 1,55,393 మంది గిరిజనులకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేయాలని నిర్ణయించినట్టు హరీశ్‌రావు చెప్పారు. ఇప్పటి వరకు గుర్తించిన లబ్ధిదారులకు పట్టాలు ముద్రించి పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పోడు భూముల పంపిణీ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం ఆదేశించినట్టు పేర్కొన్నారు.

గొర్రెల పంపిణీకి ఓకే

రెండో విడత పంపిణీ చేపట్టాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్‌లో ప్రారంభించి ఆగస్టు నెలఖారుకల్లా పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో గొర్రెల పంపిణీ కోసం 7.31లక్షల మంది లబ్ధిదారులను గతంలోనే గుర్తించినట్టు తెలిపారు.

ఇండ్ల క్రమబద్ధీకరణ

ప్రభుత్వ స్థలాల్లో పేదలు నిర్మించుకున్న ఇండ్ల క్రమబద్ధీకరణ కోసం జీవో 58, 59 కింద సకాలంలో కొందరు దరఖాస్తు చేసుకోలేకపోయారని హరీశ్‌రావు తెలిపారు. కటాఫ్ డేట్ రిలాక్సేషన్ ఇవ్వాలంటూ ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు అందాయని చెప్పారు. వాటిని దృష్టిలో ఉంచుకుని మరోసారి వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. జీవో 58 కింద ఇప్పటి వరకు 1,45,668మందికి పట్టాలు పంపిణీ చేశామనీ, 59 జీవో కింద ఇప్పటి వరకు 42 వేల మంది లబ్ధి పొందారని చెప్పారు.

తెలంగాణ భక్తుల కోసం కాశీ, శబరిమలలో వసతి గృహాలు

తెలంగాణ రాష్ట్ర భక్తుల సౌకర్యార్థం కాశీ, శబరిమలో వసతి గహాలను నిర్మించాలని నిర్ణయించినట్టు హరీశ్‌రావు చెప్పారు. కాశీలో నిర్మించే వసతి గహానికి రూ.25కోట్లు మంజూరు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వ స్థలం లభ్యం కాకపోతే ప్రయివేటు స్థలం కొనుగోలు చేసి అన్ని వసతులతో కూడిన సముదాయం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శబరిమలలో కూడా రూ.25కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇక్కడి నుంచి వెళ్లే భక్తుల కోసం అన్ని వసతులతో కూడిన భవనం నిర్మించనున్నట్టు తెలిపారు. ఇప్పటికే కేరళ ప్రభుత్వం అంగీకరించినట్టు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. గవర్నర్ దగ్గర పెండింగ్ బిల్లుల పరిష్కారం కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇదిలా ఉండగా శుక్రవారం ఢిల్లీలో ఎమ్మెల్సీ కవిత తలపెట్టిన దీక్షకు రాష్ట్ర మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతిరాథోడ్, బీఆర్ఎస్ నాయకలు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

కేసీఆర్‌పై కోపంతో బీజేపీ వైపు చూస్తే..

(మొదటిపేజీ తరువాయి)



కరీంనగర్‌లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. యాత్ర ఫర్ ఛేంజ్ పాదయాత్రలో భాగంగా గురువారం కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని పద్మనగర్ బైపాస్ రోడ్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన 'కరీంనగర్ కవాతు బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఇదే అంబేద్కర్ స్టేడియం వేదికగా 2004లో తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ మాట ఇచ్చారని గుర్తు చేశారు.మాట తప్పక మడమ తిప్పక.. సోనియా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని, ఇప్పుడు రాష్ట్రం ఎవరిపాలైందో ఆలోచన చేయాలన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఒక్క హామీనైనా నెరవేర్చారా అని, కనీసం కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. 'తెలంగాణ ఉద్యమకారులను నిరుద్యోగులను ఈ వేదికగా ప్రశ్నిస్తున్నా.. ఇక్కడ ఎంపీలుగా గెలిచిన కేసీఆర్, ఆయన కుటుంబం కరీంనగర్‌కు ఏం చేశారు? పొన్నం ప్రభాకర్‌ను గెలిపిస్తే.. తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చారు. జైపాల్ రెడ్డి చొరవతో, వ్యూహంతో ఆనాడు తెలంగాణ ఏర్పడింది. తల్లిని చంపి పిల్లను బతికించారని మోడీ అవహేళన చేసిన మాట గుర్తుంచుకోవాలి' అన్నారు. రాష్ట్ర ఏర్పాటు ఇష్టం లేని బీజేపీ నేతలకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇల్లు లేని ప్రతి పేదవాడికీ ఇల్లు కట్టుకునేందుకు రూ.5లక్షలు ఇస్తామని ప్రకటించారు. ఖాళీగా ఉన్న 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. పేద రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆది శంకరాచార్య తర్వాత దేశమంతా తిరిగిన వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమేనని టీపీసీసీ మాజీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. విద్వేషాన్ని వీడి దేశ సమైక్యతను కాపాడాలని రాహుల్ సందేశం ఇచ్చారని తెలిపారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు చూసి ఇక్కడి బీఆర్ఎస్ ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామన్న ప్రభుత్వం నిస్సిగ్గుగా ఆ హామీని గాలికొదిలేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో సామాజిక తెలంగాణ ఏర్పడలేదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. 'తెలంగాణ వచ్చింది.. కానీ నిధులు మాయమైపోయాయి. ప్రజలు కోరుకున్న సామాజిక తెలంగాణ ఏర్పడలేదు. ప్రాణహితకు అంబేద్కర్ పేరును తొలగించారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేకపోయారు' అని అన్నారు. బహిరంగసభలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, జైరాం రమేష్, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సహా రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. సభకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.

కాంగ్రెస్ ది ఛత్తీస్‌గఢ్ మోడల్
ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్

'దేశ సంపద ఒకరిద్దరి చేతుల్లోకి వెళ్లిపోయింది. ఇది బీజేపీ మోడల్. తెలంగాణ కేసీఆర్ కుటుంబం చేతిలోకి వెళ్లిపోయింది. ఇది తెలంగాణ మోడల్.. ఛత్తీస్‌గఢ్‌లో రైతాంగానికి మద్దతు ధర, నిరుద్యోగులకు భృతి ఇలా అనేక సంక్షేమాలను అమలు చేస్తున్న ఆ రాష్ట్ర మోడల్ కాంగ్రెస్‌ది' అని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ అన్నారు. దేశంలోకెల్లా రైతులకు ఎంతో మేలు చేసిన ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ సర్కారుదని చెప్పారు. నిరంకుశ పాలన నుంచి.. పేదలు, రైతుల సంక్షేమాన్ని కోరే కొత్త తెలంగాణ ఏర్పాటు చేసుకోవాలన్నారు. 'కరీంనగర్.. తెలంగాణ రెండింటికీ అవినాభావ సంబంధం ఉంది. తెలంగాణను ఎప్పుడు గుర్తు చేసుకుంటే అప్పుడు కరీంనగర్ గుర్తొస్తుంది. తెలంగాణ వచ్చినా రైతులు, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించలేదు' అన్నారు.

భూసేకరణ కేసుల వివరాలివ్వండి

- సిద్దిపేట కలెక్టర్‌కు హైకోర్టు నోటీసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సిద్దిపేట జిల్లాలో 22 భూసేకరణ నోటిఫికేషన్ల ప్రొసీడింగ్‌ల రికార్డుల్ని సీల్డ్ కవర్‌లో అందజేయాలని ఆ జిల్లా కలెక్టర్‌కు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవీదేవి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 2022లో గడువు ముగిసిన తర్వాత భూసేకరణ ప్రిలిమినరీ నోటిఫికేషన్‌ల పొడిగింపునకు ఉత్తర్వులు ఇవ్వడాన్ని పిటిషనర్లు సవాల్ చేసిన వ్యాజ్యంపై విచారణ ఈ నెల 23కి వాయిదా పడింది. సిద్దిపేట జిల్లాలో 2022, గెజిట్ నంబర్ 109 నుంచి 125 వరకు గడువు ముగిసిందని, గడువు ముగిసినా ప్రిలిమినరీ నోటిఫికేషన్ల ఆధారంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేస్తోందని పిటిషనర్ల వాదన. కౌంటర్ దాఖలుకు 2 వారాల గడువు కావాలని ప్రభుత్వం కోరింది. భూసేకరణ నోటిఫికేషన్ల పొడిగింపునకు చెందిన రికార్డులను సీల్డ్ కవర్‌లో అందజేస్తే తదుపరి విచారణలో వాటిని పరిశీలించి తగిన ఉత్తర్వులు ఇస్తామని హైకోర్టు వెల్లడించింది.

మెడికల్ సీట్ల అమ్మకం కేసు

- కాశ్మీర్‌లో ఈడీ సోదాలు

శ్రీనగర్ : పాకిస్థాన్‌లోని మెడికల్ సీట్లను జమ్ముకాశ్మీర్ విద్యార్థులకు విక్రయించారనే ఆరోపణలకు సంబంధించిన కేసులో గురువారం ఈడీ సోదాలు నిర్వహించింది. హురియత్ నేతల నివాసాలతో పాటు మూడు ప్రదేశాల్లో సోదాలు జరిపినట్టు ఈడీ అధికారులు తెలిపారు. అనంతనాగ్‌లోని ఖాజీ యాసిర్ నివాసం, శ్రీనగర్‌లో జమ్ముకాశ్మీర్ సాల్వేషన్ మూమెంట్ చైర్మన్ జఫర్ భట్, అనంత్‌నాగ్‌లోని మట్టాన్ ప్రాంతంలో ఉన్న మహమ్మద్ ఇక్బాల్ ఖాజా నివాసంలో ఈ సోదాలు జరిపారు. సోదాల్లో ఇడి అధికారులతో పాటు జమ్ముకాశ్మీర్ పోలీసులు కూడా పాల్గొన్నారు. పాకిస్థాన్‌లోని మెడికల్ సీట్లను జమ్ముకాశ్మీర్ విద్యార్థులకు విక్రయించడంతో వచ్చిన సొమ్ము ఉగ్రవాద నిధులకు, ఉగ్రవాద మద్దతుకు ఉపయోగించినట్టు ఈడీ అధికారులు ఆరోపిస్తున్నారు.

మహిళలను దూషించిన కర్ణాటక బీజేపీ ఎంపీ

బెంగళూరు : మహిళా దినోత్సవం రోజున ఓ మహిళపై కర్ణాటక బీజేపీ ఎంపీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బొట్టు పెట్టుకోలేదంటూ ఓ మహిళను దూషించారు. వివరాల్లోకి వెళితే.. కర్నాటక బీజేపీ నేత ఎస్ మునిస్వామి ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్న కోలార్‌లో మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా సేల్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఒక దుకాణం వద్ద వస్తువులను విక్రయిస్తున్న మహిళ నుదిటిపై బొట్టు లేకపోవడంతో ఎంపీ బహిరంగంగా తిట్టారు. 'మొదట బొట్టు పెట్టుకోండి.. మీ భర్త బతికే ఉన్నాడు కదా..? మీకు ఇంగితజ్ఞానం లేదు' అంటూ నానా దుర్భాషలాడారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ గా మారింది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ సంస్కృతి ఏంటో, మహిళలను అది ఎంత చులకనగా చూస్తుందో ఈ ఘటనను బట్టి స్పష్టమవుతోందని ఆ పార్టీ విమర్శించింది.

8 రోజుల్లోనే మూడోసారి భూకంపం

ఫయాజాబాద్ : ఆఫ్ఘనిస్తాన్‌లో వారం రోజుల వ్యవధిలో మూడోసారి భూకంపం సంభవించింది. తాజాగా గురువారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఫైజాబాద్‌లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. భూకంప తీవ్రత 4.7గా నమోదైనట్టు నేషనల్ సిస్మోలజీ సెంటర్ (ఎన్‌సిఎస్) వెల్లడించింది. ఫైజాబాద్‌కు తూర్పు ఈశాన్యంగా 285 కిలోమీటర్ల దూరంలో భూకంపం సంభవించిందని ఎన్‌సిఎస్ ట్వీట్ చేసింది. ఈ భూకంపం 73.47 పొడవు, 38.22 వెడల్పు, 107 కిమీ లోతులో సంభవించిందని ఎన్‌సిఎస్ తన ట్వీట్‌లో పేర్కొంది. కాగా, ఆఫ్ఘనిస్తాన్‌లో మార్చి నెల మొదటివారంలోనే వరుసగా మూడోసారి భూకంపం సంభవించింది. గత బుధవారం మధ్యాహ్నం 1.40 గంటల సమయంలో కూడా 4.2 తీవ్రతతోనూ, మళ్లీ మార్చి 2న 4.1 తీవ్రతతోనూ ఇదే ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి.

క్యూబాలో కొలంబియా శాంతి చర్చలు

బొగోటా : కొలంబియా ప్రభుత్వానికి, నేషనల్ లిబరేషన్ ఆర్మీ (ఇఎల్‌ఎన్) మధ్య జరగనున్న శాంతి చర్చలకు క్యూబా ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ మేరకు క్యూబా అధ్యక్షులు గుస్తావో పెట్రో పార్టీ హ్యూమన్ కొలంబియా, ఇఎల్‌ఎన్ పార్టీలు మెక్సికో సిటీ నుండి ఉమ్మడి ప్రకటన చేశాయి. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశాల జాబితాలో కరేబియన్ దీవిని చేర్చడం అన్యాయమని ఈ ప్రకటన తెలిపింది. కొలంబియన్ల మధ్య సయోధ్యకు, శాంతి చర్చలకు క్యూబా ఎప్పుడూ మద్దతుగా నిలుస్తుందని ఈ ప్రకటన పేర్కొంది. త్వరలో క్యూబాలో జరగనున్న శాంతి చర్చలకు రెండు పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు క్యూబాకు వెళ్లనున్నారు. కాగా, ఈ శాంతి చర్చలపై క్యూబా అధ్యక్షులు మిగ్యుల్ డియాజ్ కానెల్ మాట్లాడుతూ శాంతి చర్చలకు తాము చేసిన అభ్యర్థనను అంగీకరించడం ఇరు పార్టీలూ క్యూబా ప్రభుత్వానికి ఇచ్చిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు.

వనం పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం కేసీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



'జెనిసిస్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ భారత్ రాష్ట్ర సమితి (భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ నిర్ధారణ) తొలి ఆంగ్ల పుస్తకాన్ని గురువారం ప్రగతి భవన్‌లో సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆవిష్కరించారు. జాతీయ రాజకీయాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఐదేండ్లుగా చేసిన మేధోమథనానికి దర్పణంగా సీపీఆర్‌వో వనం జ్వాలా నరసింహారావు ఈ పుస్తకాన్ని రచించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ ప్రచురించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారిరువురినీ అభినందించారు. 2018 మార్చి 3న ప్రగతిభవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. జాతీయ రాజకీయాల్లో రావాల్సిన గుణాత్మక మార్పు ఆవశ్యకతను వివరించారు. ఆ మార్పు కోసం ప్రజలు కోరుకుంటే తాను జాతీయ రాజకీయాల్లోకి వస్తానన్న చెప్పారు. అప్పటి నుంచి 2023 ఫిబ్రవరి 5న నాందేడ్‌లో జరిగిన బీఆర్ఎస్ సభ వరకు 35 వ్యాసాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. వర్తమాన జాతీయ రాజకీయాల గురించి పరిశోధనా దక్పథంతో అధ్యయనం చేసే వారికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని జూలూరి గౌరీశంకర్ చెప్పారు.

మహిళా ఆర్థిక సాధికారతకు కృషి

- బ్రెజిల్ అధ్యక్షులు లూలా వెల్లడి

బ్రెసిలియ : మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా, లింగ సమానత్వంతోపాటు, ఆర్థిక సమానత్వం కోసం లూలా ప్రభుత్వం కృషి చేస్తోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవంనాడు మహిళలకు అనుకూలమైన విధానాలను రూపొందించి.. వాటిని అమలు చేయనున్నట్లు బ్రెజిల్ అధ్యక్షులు లూలా ప్రకటించారు. బుధవారం రోజు (మార్చి 8)న బ్రెసిలియాలోని ప్లానాల్టో ప్యాలెస్‌లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకులకు ఆయన హాజరయ్యారు. ఈ వేడుకల్లో లింగ సమానత్వానికి అనుకూలంగా బిల్లును ఆయన ప్రవేశపెట్టారు. ఈ బిల్లుతో రాబోయే రోజుల్లో పురుషులతో సమానంగా మహిళలకు అక్కడ జీతం వర్తించనుంది. ప్రస్తుతం బ్రెజిల్‌లో పురుషులతో సమానంగా పనిచేస్తున్నా..వారికంటే 22 శాతం తక్కువ జీతాన్ని పొందుతున్నారు. పనితోపాటు, జీతం సమానం కోసమే లూలా ఈ బిల్లును ప్రవేశపెట్టారు.
కాగా, లూలా ప్రభుత్వం మహిళలకు అనుకూలమైన మరికొన్ని నిర్ణయాలను తీసుకుంది. రుతుక్రమ సమయంలో మహిళలు ఉపయోగించే శానిటరీ ప్యాడ్స్‌ను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయనుంది. అలాగే 1,189 నర్సరీల నిర్మాణం చేపట్టనుంది.

అక్కడ మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా 'లైవ్ వితౌట్ వయోలెన్స్' ప్రోగ్రామ్‌ని మళ్లీ తిరిగి ప్రారంభించనుంది. ఈ కార్యక్రమం కోసం లూలా ప్రభుత్వం 72 మిలియన్ డాలర్లను కేటాయించనుంది. బ్రెజిలియన్ రాజకీయవేత్త, మానవహక్కుల కార్యకర్త అయిన మారియెల్ ఫ్రాంకోను తీవ్రవాదులు మార్చి 14న కాల్చి చంపారు. ఆమె చేసిన పోరాటాలకు గుర్తుగా హింసకు వ్యతిరేకంగా మార్చి 14వ తేదీన 'మారియెల్ ఫ్రాంక్'డేగా లూలా ప్రభుత్వం జరపనుంది.

దేశంలో కోటి మందికి పైగా వృద్ధులకు మతి మరుపు

- ఏఐ అధ్యయనంలో వెల్లడి



న్యూఢిల్లీ : దేశంలో 60 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న కోటి మందికిపైగా వృద్ధులు మతి మరుపు (డెమెంటియా)తో బాధపడుతున్నారు. అమెరికా, ఇంగ్లండ్, ఫ్రాన్స్ వంటి దేశాలతో సమానంగానూ భారత్‌లోనూ ఈ వ్యాధి ప్రాబల్య రేటు ఉంది. అయితే ఆయా దేశాల్లో మాదిరిగా మనదేశంలో ఈ వ్యాధిని తీవ్రంగా పరిగణించడం లేదు. డెమెంటియా అనేది జ్ఞాపకశక్తి, ఆలోచన, తార్కికం, జడ్జిమెంట్ వంటి మానసిక ప్రక్రియల బలహీనతకు దారి తీస్తుంది. తద్వారా రోజువారీ విధులను నిర్వహించే వ్యక్తి సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. తాజాగా ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం 2050 నాటికి దేశంలో 60 ఏళ్లు దాటిన వారు మొత్తం జనాభాలో 19.1 శాతం ఉంటారని అంచనా. వృద్ధుల జనాభా పెరుగుదలతో ఈ వ్యాధి బాధితులు కూడా పెద్ద సంఖ్యలో పెరుగుతారు. 31,477 మంది వృద్ధుల నుంచి సేకరించిన సమాచారాన్ని సెమీ-పర్‌వైజ్డ్ మెషిన్ లెర్నింగ్ అనే కృతమ మేధస్సు (ఎఐ) సాంకేతికత ఉపయోగించి విశ్లేషించారు. దీని ఆధారంగా న్యూరో ఎపిడెమియాలజీ జర్నల్‌లో తాజా పరిశోధన ప్రచురించారు. దేశంలో 60 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వృద్ధుల్లో డెమెంటియా ప్రాబల్యం రేటు 8.44 శాతంగా ఉంటుందని పరిశోధకుల బృందం అంచనా వేసింది. ఇది 10.08 మిలియన్ల జనాభాకు సమానం. అలాగే అమెరికాలో 8.8 శాతం, ఇంగ్లండ్‌లో 9 శాతం, జర్మనీలో 8.5 శాతం, ఫ్రాన్స్‌లో 9శాతంగానూ ఈ వ్యాధి ప్రాబల్య రేటుకు సమానంగా భారత్‌లో ఉంది. మహిళలు, నిరక్షరాస్యులు, గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు ఈ వ్యాధితో ఎక్కువగా బాధపడుతున్నారు.

డిగ్రీ కాలేజీలకు మూడేండ్ల వరకు గుర్తింపు

ఈ విద్యాసంవత్సరం ముగిసేలోగా అఫిలియేషన్లు పూర్తి

- జులై నుంచి తరగతులు ప్రారంభం
- కొత్తగా బీఎస్సీ కంప్యూటర్స్ కోర్సు
- ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రయివేటు డిగ్రీ కాలేజీలకు ఇక నుంచి మూడేండ్ల వరకు విశ్వవిద్యాలయాలు అనుబంధ గుర్తింపును ప్రకటిస్తాయని ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి చెప్పారు. ప్రస్తుత విద్యాసంవత్సరం ముగిసేలోగా అఫిలియేషన్ల ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆరు సంప్రదాయ విశ్వవిద్యాలయాల వీసీలు, కళాశాల విద్యాశాఖ కమిషనర్‌తో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, వీసీలు డి రవీందర్, టి రమేష్, సిహెచ్ గోపాల్‌రెడ్డి, లక్ష్మీకాంత్ రాథోడ్, ఎస్ మల్లేష్, డి రవీందర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం తనను కలిసిన విలేకర్లతో లింబాద్రి మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరం జులైలో ప్రారంభమవుతుందని చెప్పారు. జులై నుంచే డిగ్రీ ప్రథమ సంవత్సరంతోపాటు మిగిలిన విద్యార్థులకు తరగతులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈలోగా అఫిలియేషన్ల ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఆలస్యం కావడం వల్ల కాలేజీలు, ఉన్నత విద్యామండలి, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఒక కొత్త కోర్సు కోసం గతంలో 20 కోర్సులకు గుర్తింపు ఇవ్వకుండా ఆపడం సరైంది కాదన్నారు. ఇకనుంచి డిగ్రీ కాలేజీలకు మూడేండ్ల వరకు అనుబంధ గుర్తింపు ఇస్తామని చెప్పారు. మొదటి ఏడాది అఫిలియేషన్ ఫీజు కట్టాలనీ, రెండు, మూడో ఏడాది ఆన్‌లైన్‌లో వివరాలను సంబంధిత విశ్వవిద్యాలయాలకు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. అఫిలియేషన్ల కోసం వర్సిటీల వారీగా యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టం పోర్టల్ అందుబాటులో ఉంటుందని వివరించారు. కోర్సులకు ఇచ్చే అఫిలియేషన్లలో కూడా మార్పులు చేస్తున్నామని అన్నారు. ఒక్కో కోర్సుకు ఒక గుర్తింపు ఇవ్వబోమని చెప్పారు. ఉదాహరణకు మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్ ఉండే సబ్జెక్టులకు బీఎస్సీ ఫిజికల్ సైన్స్ కోర్సుకు గుర్తింపును ప్రకటిస్తామని వివరించారు. వీసీలు, రిజిస్ట్రార్లు, అధ్యాపకులు కాలేజీలకు అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి కొత్తగా బీఎస్సీ కంప్యూటర్స్ కోర్సును ప్రవేశపెడతామన్నారు. కంప్యూటర్ సబ్జెక్టుకు ఎక్కువ క్రెడిట్లు, మ్యాథ్స్ సబ్జెక్టుకు తక్కువ క్రెడిట్లు ఉంటాయని అన్నారు. డిగ్రీ విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సైబర్ సెక్యూరిటీ కోర్సును ప్రవేశపెడుతున్నామని చెప్పారు. విద్యార్థులు కోవిడ్ సమస్యలను అధిగమించే విద్యాసంవత్సరంగా మారుస్తామని వివరించారు. జాతీయస్థాయిలో పీజీ ప్రవేశాలకు రాతపరీక్షలను దృష్టిలో ఉంచుకుని అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందిస్తామని చెప్పారు. డిగ్రీ కాలేజీలకు న్యాక్ గుర్తింపును పొందడంపైనా దృష్టి కేంద్రీకరిస్తామని అన్నారు. న్యాక్ పొందే కాలేజీకి సీడ్ మనీ కింద రూ.లక్ష ప్రోత్సాహకంగా ఉన్నత విద్యామండలి ఇస్తుందన్నారు. సెమినార్లు నిర్వహించి న్యాక్ ప్రాధాన్యతను వివరిస్తామని చెప్పారు. త్వరలో వర్సిటీల వారీగా డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాళ్లతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. వర్సిటీల వీసీలతో న్యాక్ డైరెక్టర్‌తో సమావేశాన్ని నిర్వహిస్తామని చెప్పారు. కాలేజీల్లో నాణ్యతా ప్రమాణాలు పెరిగేందుకు ఈ చర్యలు దోహదపడతాయని వివరించారు.

హైదరాబాద్ కేబీఆర్ పార్కు పేరు మార్చాలి

- టీపీఎస్ అధ్యక్షురాలు నిరాకిషోర్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

తెలంగాణ తొలి దశ ఉద్యమంలో వందలాదిమంది విద్యార్థుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి పేరు మీద ఉన్న కేబీఆర్ పార్కు పేరు మార్చాలని తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) అధ్యక్షురాలు నిరాకిషోర్ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లో అసెంబ్లీ ఎదురుగా ఉన్న తెలంగాణ మృతవీరుల స్మారక స్థూపం గన్‌పార్క్ వద్ద టీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు జలియన్‌వాలా బాగ్ ఉదంతం తర్వాత స్వతంత్ర భారతంలో జరిగిన అతిపెద్ద నరమేధం 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమమే అని ఆమె పేర్కొన్నారు. వందకు పైగా పోలీస్ కాల్పుల్లో 369 మంది విద్యార్థులు మరణించారనీ, అందుకు కారకుడైన కాసు బ్రహ్మానందరెడ్డి పేరు మీద తెలంగాణ రాష్ట్రంలో పార్క్ ఉండాల్సిన అవసరం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే కేబీఆర్ పార్కుకు తెలంగాణ మృతవీరుల స్మారక పార్కుగా పేరు మార్చాలని డిమాండ్ చేశారు. టీపీఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ నెల రోజుల్లో కేబీఆర్ పార్కు పేరు మార్చకపోతే తదుపరి కార్యాచరణతో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్ నారాయణ కార్యదర్శి సనావుల్లా ఖాన్ యువ నాయకులు బింగి వార్ రవి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వో వ్యవస్థ రద్దు కేసు 20కి వాయిదా

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

విఆర్ఓ వ్యవస్థ రద్దు చట్ట ప్రకారమే జరిగిందని, విఆర్ఓలుగా చేసే వారిని వేరే ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేశామనీ, 60 మంది విఆర్ఓలు మాత్రమే రెవెన్యూ శాఖలో కొనసాగించాలని కోరుతున్నారని ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. విఆర్ఓలను ఇతర శాఖల్లోకి పంపడం అన్యాయమంటూ దాఖలైన పలు రిట్లను ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీ డివిజన్ బెంచ్ గురువారం విచారించింది. పిటిషన్లను కొట్టేయాలని ప్రభుత్వం కోరింది. పిటిషనర్ల వాదనలను ఈ నెల 20న విచారిస్తామని హైకోర్టు ప్రకటించింది.

సీబీఐ దర్యాప్తుపై స్టే ఇవ్వండి

- ఎంపీ అవినాష్‌రెడ్డి పిటిషన్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ చేస్తున్న దర్యాప్తును నిలిపేస్తూ స్టే ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి తెలంగాణ హైకోర్టులో గురువారం లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. కేసు దర్యాప్తును అడ్డుకోని పక్షంలో సీబీఐ విచారణను ఆడియో, వీడియో రికార్డింగ్ చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. తనను కేసులో అన్యాయంగా ఇరికించే కుట్ర జరుగుతోందని, వెంటనే హైకోర్టు న్యాయం చేయాలని కోరారు. వైఎస్ వివేకా 2010లో షేక్ షమీమ్‌ను రెండో పెండ్లి చేసుకున్నారనీ, దీంతో వివేకాకు భార్య, కుమార్తెలతో గొడవలు వచ్చాయని తెలిపారు. వివేకా–షమీమ్‌లకు 2015లో కొడుకు కూడా పుట్టడంతో ఆస్తుల వివాదం కూడా వచ్చిందన్నారు. వివేకా హత్య తర్వాత టీడీపీ కడప జిల్లా నేత బీటెక్ రవిని వివేకా కుమార్తె సునీత కలిశారనూ, సునీత భర్త రాజశేఖర్‌రెడ్డితో కలపి టీడీపీ అధినేత చంద్రబాబును కలిశారనీ, వివేకా హత్య కేసు వెనుక చంద్రబాబు హస్తం ఉందన్నారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు విచారణ చేసే అవకాశాలు ఉన్నాయి.

ప్రజాపంథా ఆధ్వర్యంలో

నేడు హైదరాబాద్‌లో సదస్సు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఫాసిస్టు రూపంలోకి మారుతున్నదని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయల సుభాష్‌చంద్రబోస్ ఏడో వర్ధంతి సందర్భంగా 'ఫాసిస్టు ప్రమాదంలో భారతదేశ ప్రజాస్వామ్యం'అనే అంశంపై శుక్రవారం ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు హైదరాబాద్‌లో సదస్సును నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్, వీక్షణం సంపాదకులు వేణుగోపాల్, భార్గవ, రమేష్ పట్నాయక్, దేవి, సతీష్‌చందర్ తదితరులు ప్రసంగిస్తారని వివరించారు.

టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో

వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ హాల్‌టికెట్లు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి ఈనెల 15,16 తేదీల్లో రాతపరీక్షలను నిర్వహించనున్నట్టు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో ఆ పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థుల హాల్‌టికెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈనెల 15న ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్–2, 16న ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు రాతపరీక్షలుంటాయని వివరించారు.

నీట్ సాధనకు కోటా

డిజిటల్ కంటెంట్ సిద్ధం

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

నీట్–2023కు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం కోటా నీట్ డిజిటల్ స్టడీ మెటీరియల్ సిద్ధంగా ఉన్నది. విద్యార్థులకు క్విక్ రివిజన్ ఎంతో అవసరం. ఎన్‌సీఈఆర్టీ ప్రశ్నలు, గత ప్రవేశ పరీక్షల ప్రశ్నలు, టెస్ట్ సిరీస్, గ్రాండ్ టెస్టులకు సంబంధించిన పాఠ్యాంశాల వారీగా డిజిటల్ బుక్‌లెట్ సిద్ధం చేసినట్టు ఐఐటీ, జేఈఈ/నీట్ ఫోరం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ డిజిటల్ బుక్‌లెట్లను మొబైల్ వెర్షన్‌లో వాట్సాప్ ద్వారా పొందొచ్చని సూచించింది. నీట్ డిజిటల్ అని టైపు చేసి 98490 16661 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా సందేశం పంపాలని కోరింది.

దేశానికి మాయని మచ్చ కేజ్రీవాల్

అన్నాహజారే స్పందించాలి

- భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

అవినీతిని ఊడ్చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ లిక్కర్ స్కాములకు పాల్పడి దేశానికి మాయని మచ్చ తెచ్చారని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. దీనిపై అన్నాహజారే స్పందించాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ నిర్ణయానికి అక్కడి సీఎం కేజ్రీవాల్ బాధ్యత వహించాల్సిందేనని స్పష్టం చేశారు. ఈడీ నోటీసులిస్తే సమగ్ర విచారణకు వెళ్లాల్సిన కవిత, అది తెలంగాణ ప్రజలకు అవమానమని వ్యాఖ్యానించడాన్ని భట్టి ఖండించారు. లిక్కర్ స్కామ్‌కు తెలంగాణ సమాజానికి సంబంధం ఏంటని ప్రశ్నించారు. తాను 16 నుంచి పాదయాత్ర చేస్తానని, ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు ఉంటుందని తెలిపారు.

సంపాదకీయం

సవాళ్లు అధిగమిస్తూ... కొత్త అడుగులేస్తూ...

ప్రపంచంలో రెండవ పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశం చైనా. కొనుగోలు శక్తి (పిపిపి)పద్ధతిలో లెక్కించినపుడు జీడీపీలో అది తొలి స్థానంలో ఉంది. సాంప్రదాయ లెక్కింపులో త్వరలో అమెరికాను అధిగమించి అగ్రస్థానానికి చేరనుందని అందరూ చెబుతున్నదే. దీని అర్థం అమెరికా లేదా ఐరోపా ధనిక దేశాల స్థాయికి చేరిందని కాదు. ఇటీవలి

చైనా పార్లమెంటు ప్రస్తుతం చర్చిస్తున్న మరో ప్రధాన అంశం ఆర్థిక, విత్తరంగాల డిజిటలైజేషన్ వంటి కృత్రిమ మేథ పద్ధతుల ద్వారా జనానికి, ఇతర దేశాలకు సులభంగా సేవలను అందించటం, అమెరికా, ఐరోపా దేశాలతో పోటీ పడేట్లు తీర్చిదిద్దటం. అలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకు అందకుండా కట్టడిచేసేందుకు ఆ రంగంలో ముందున్న దేశాలను కూడ గట్టుకొని అమెరికా సాంకేతిక పోరును ప్రారంభించింది. దాన్ని అధిగమించకపోతే చైనా పురోగమనానికి తాత్కాలికంగానైనా కొన్ని ఆటంకాలు తలెత్తుతాయి. అందుకే యుద్ధ ప్రాతిపదికన అవసరమైన శాస్త్ర, పరిశోధన అభివృద్ధి రంగాలను నడిపించాలని చైనా నిర్ణయించింది.

కాలంలో తలెత్తిన సమస్యల పూర్వరంగంలో చైనా ద్రవ్య లేదా విత్త రంగాన్ని మరింతగా క్రమబద్ధీకరించే పెనుమార్పులను ప్రకటించారన్నది తాజావార్త. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో దానికి తుదిరూపం ఇస్తారు. మారుతున్న పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా మారకపోతే అదే పెద్ద ఆటంకంగా మారుతుంది. చైనాలో ఏం జరిగినా అది కొంత మందికి వింతగానూ మరి కొందరికి ప్రతికూలంగా కనిపిస్తుంది. అనేక దేశాల్లో ముందుగానే టాంటాం వేస్తే ఒక విధానంపై చైనాలో అంతర్గతంగా చర్చ జరిపి సిద్ధంకాగానే ప్రకటన అమలు చేస్తారు. ఏ పద్ధతిలో చేశారు అనేదాని కంటే ప్రకటించిన విధానం ఎలాంటి ఫలితాలను ఇచ్చిందన్న దాన్ని గీటురాయిగా తీసుకోవాలి. మన దేశ మార్కెట్‌ను స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి విదేశాలకు తెరిచాం. కానీ చైనా 1978లో ఆ పని చేసింది. రెండు దేశాలూ సాధించిన వృద్ధిని చూస్తే నక్కకూ నాగలోకానికి ఉన్నంత తేడా కనిపిస్తుంది.

తమదేశ లక్షణాలతో సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం జరుపుతున్నట్లు చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. దానిలో భాగంగానే గత నాలుగున్నర దశాబ్దాల్లో వచ్చిన అనుభవాలు, తలెత్తిన ప్రతికూల సమస్యలు, తాజాగా అమెరికా, ఇతర ధనిక దేశాల నుంచి ఎదురవుతున్న కొత్త సవాళ్ల నేపథ్యంలో విత్త రంగ నియంత్రణలో పెనుమార్పులను తలపెట్టింది. బ్యాంకింగ్, బీమా రంగాల్లో ఉన్న సంపద విలువ 400లక్షల కోట్ల ఇవాన్‌లు లేదా 57.7లక్షల కోట్ల డాలర్లు. ఇటీవలి కాలంలో కొన్ని చోట్ల పేలినట్లు చెబుతున్న నిర్మాణ రంగ బుడగలు, దివాలాతీసిన బ్యాంకులు, వీధుల్లోకి వచ్చిన జనం, జాక్ మా వంటి వారు చిన్న కంపెనీలను మింగివేసేందుకు చూడగా అదుపుచేసిన తీరు, కంపెనీల్లో మదుపుదార్లకు రక్షణ వంటి అనేక అంశాలు ఒక సమగ్రమైన నియంత్రణ వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరాన్ని ముందుకు తెచ్చాయి. అంతేకాదు బిఆర్ఐ పేరుతో వివిధ దేశాల్లో పెడుతున్న పెట్టుబడులు, ఇస్తున్న రుణాల గురించి పెద్ద ఎత్తున చైనా వ్యతిరేకులు చేస్తున్న తప్పుడు ప్రచారం గురించి తెలిసిందే. ఏక గవాక్షం ద్వారా ఇలాంటి వాటిని నడిపించటం, జవాబుదారీతనాన్ని పెంచటం కూడా తాజా మార్పుల వెనుక ఉంది.



దీని అర్థం అక్కడేదో అదానీ కంపెనీల వంటి భారీ కుంభకోణాలో, ఆర్థిక రంగాన్ని కుదేలు చేసే పరిణామాలో జరిగినట్లు కాదు. మన దేశం ప్రతి రాష్ట్రానికి ఒక రిజర్వుబాంకు శాఖ ఉంటే చైనా రిజర్వుబాంకు శాఖలు కేవలం పదకొండు మాత్రమే. మన జీడీపీ మూడున్నరలక్షల కోట్ల డాలర్లు కాగా పదిహేడున్నరలక్షల కోట్ల డాలర్లతో చైనా ఉంది. అందువలన చైనా రిజర్వుబాంకు విస్తరణ కూడా తాజాగా తలపెట్టిన మార్పుల్లో ఒకటి. వివిధ రంగాలకు ఉన్న నియంత్రణ వ్యవస్థలు ఒకదానికి మీదకు ఒకటి రావటం వంటి లోపాలను అవకాశంగా తీసుకొని అక్రమాలకు పాల్పడిన వారిని అనేక మందిని శిక్షించారు. పెద్ద సంఖ్యలో ఉన్న విదేశీ సంస్థలు వాటి ఆర్థిక, ద్రవ్య సంబంధ లావాదేవీలు, వాటి సంపద కూడా తక్కువేమీ కాదు. వాటన్నింటిని మరింతగా నియంత్రించాల్సిన అవసరం ఉంది. ఈ చర్యల ద్వారా చైనా కమ్యూనిస్టు పార్టీ, తద్వారా అధినేత షీ జింపింగ్ నియంత్రణ, అధికారం మరింతగా విస్తరించుకొనేందుకే అని విదేశాల్లో కొందరు చిత్రించటంలో అర్థం లేదు. తమ అక్రమాలకు దారులు బంద్ అవుతున్నాయనే ఏడుపు తప్ప మరొకటి కాదు.

చైనా పార్లమెంటు ప్రస్తుతం చర్చిస్తున్న మరో ప్రధాన అంశం ఆర్థిక, విత్తరంగాల డిజిటలైజేషన్ వంటి కృత్రిమ మేథ పద్ధతుల ద్వారా జనానికి, ఇతర దేశాలకు సులభంగా సేవలను అందించటం, అమెరికా, ఐరోపా దేశాలతో పోటీ పడేట్లు తీర్చిదిద్దటం. అలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకు అందకుండా కట్టడిచేసేందుకు ఆ రంగంలో ముందున్న దేశాలను కూడ గట్టుకొని అమెరికా సాంకేతిక పోరును ప్రారంభించింది. దాన్ని అధిగమించకపోతే చైనా పురోగమనానికి తాత్కాలికంగానైనా కొన్ని ఆటంకాలు తలెత్తుతాయి. అందుకే యుద్ధ ప్రాతిపదికన అవసరమైన శాస్త్ర, పరిశోధన అభివృద్ధి రంగాలను నడిపించాలని చైనా నిర్ణయించింది. కొత్తగా ఏర్పాటు చేస్తున్న జాతీయ విత్త క్రమబద్ధీకరణ కమిషన్(ఎన్ఎఫ్ఆర్‌సి)లో ఇది కూడా భాగంగానే ఉండనుంది. షీ జింపింగ్ 2013లో అధికారానికి వచ్చిన తరువాత మూడు అంశాల పునర్వ్యస్థీకరణల మీద కేంద్రీకరించారు. ఒకటి ద్రవ్య స్థిరత్వం-అభివృద్ధి కమిషన్, రెండవది వృద్ధుల వ్యవహారాల మంత్రిత్వశాఖ, మూడవది తాజా అంశం. అనేక ఐరోపా దేశాలు వందల సంవత్సరాల పాటు అభివృద్ధి చెందిన తరువాత జనాభా పెరుగుదల తగ్గి, వృద్ధుల సంఖ్య పెరగటాన్ని చూశాం. ఇప్పుడు చైనా ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉండగానే ఆ సమస్యలను ఎదుర్కొం టున్నది. సోషలిస్టు వ్యవస్థలో మానవాభివృద్ధి, దానిలో భాగంగా జీవితకాలం పెరగటం దీనికి ఒక కారణంగా చెప్పవచ్చు. అందువలన చైనా సమాజం ఈ సవాళ్లను కూడా అధిగమించే సత్తా, ముందు చూపు కలిగి ఉందని చెప్పవచ్చు.

పాకిస్థాన్ సంక్షోభం... ఒక పరిశీలన

ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు ఎప్పటికప్పుడు జరుగుతున్నప్పటికీ, పాకిస్థాన్ నిజానికి మిలిటరీ ఆధ్వర్యంలో నడిచే దేశం. కాబట్టి సైన్యం ఇప్పుడు అక్కడ అన్నిటికన్నా ప్రాధాన్యత కలిగిన విభాగం. ఆ సైన్యానికే రెండు పూటలా భోజనం కష్టమవుతుండడం పాకిస్థాన్‌లో నెలకొన్న తీవ్ర సంక్షోభానికి దర్పణం పడుతోంది. తీవ్ర ఆర్థిక సంక్షోభంతో పాటు తీవ్రవాద దాడులు కూడా పదే పదే జరుగుతున్నాయి. సైన్యం, పోలీసులకు వ్యతిరేకంగా ఉగ్రవాద సంస్థ తెహ్రిక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్ (టిటిపి) ఈ దాడులకు పాల్పడుతోంది. ఈ ఏడాది పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న పాకిస్థాన్‌లో రాజకీయ రంగం కూడా ఉత్కంఠ రేపుతోంది. దీని నుంచి పాకిస్థాన్ ఆర్మీ కూడా ప్రయోజనం పొందాలని చూస్తోంది.

అర్ధరాత్రి వాష్ రూమ్ కోసం ఇంట్లో నుంచి బయటికి వచ్చిన ఓ డిగ్రీ విద్యార్థిని ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దారుణంగా హతమార్చిన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర సంచలనం సృష్టిస్తుంది. హత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. బాలాపూర్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం ... నాగర్‌కర్నూల్ వెల్దండ మండల్‌కు చెందిన డెగావత్ ఫూల్ సింగ్ కుటుంబం 20 ఏళ్ల క్రితం షాహీన్ నగర్ లోని వాది యే ఉమర్ ప్రాంతానికి వలస వచ్చారు. ఫూల్ సింగ్ కు భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక్క కుమారుడు సంతానం. డెగావత్ పవన్ (22) డిగ్రీ చదివేవాడు. సంవత్సర కాలంగా పవన్ కు అదే ప్రాంతానికి చెందిన వేరే వర్గానికి చెందిన ఓ యువతితో ప్రేమ వ్యవహారం నడుస్తుంది. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా ఇరు వర్గాల మధ్య గొడవలు తలెత్తుతున్నాయని, మరోమారు బుధవారం సాయంత్రం కూడా యువతి బంధువులు పవన్‌తో డబ్బుల విషయంలో గొడవకు దిగినట్లు తెలిసిందన్నారు. ఇరువర్గాల మధ్య బేదాభిప్రాయాలు తలెత్తాయి. కాసేపటికే ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. రాత్రి 11.40 గంటలకు పవన్ వాష్ రూమ్ కని బయటికి వచ్చాడు. అప్పటికే అక్కడ మాటువేసిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దారుణంగా దాడిచేశారు. తీవ్ర గాయలైన పవన్ పరిగెత్తుకుంటూ ఇంట్లోకి వచ్చి కుప్పకూలాడు. దాడికి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులు ఇంట్లోకి కూడా వస్తుండడాన్ని గమనించిన కుటుంబసభ్యులు పెద్ద పెట్టున కేకలు వేశారు. దీంతో సదరు వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన పవన్ ను చికిత్స నిమిత్తం ఆటోలో ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న మహేశ్వరం డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ అంజయ్య, బాలాపూర్ ఇన్స్పెక్టర్ భాస్కర్ లు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. పవన్‌పై దాడికి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులు పవవ్ ప్రేమించిన యువతి బాబాయ్ గౌస్, సద్దాంలుగా పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలాపూర్ పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నాయి బ్రాహ్మణుల కులవృత్తికి రక్షణ కల్పించాలి



నవతెలంగాణ-ఎల్బీనగర్

కార్పొరేట్ సంస్థలను తరిమికొట్టాలని, కులవృత్తులను కాపాడుకోవాలంటూ తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం దిల్‌సుఖ్ నగర్ నుండి ర్యాలీ నిర్వహించారు. ఇతర కులస్తులు ఏర్పాటు చేస్తున్న సెలూన్ దగ్గర నాయి బ్రాహ్మణులు దీక్ష చేపట్టారు. ఇతర కులస్తులు, కార్పొరేట్ సంస్థలు నాయీ బ్రాహ్మణ వృత్తులోకి వచ్చి తమ పొట్టను కొడుతున్నారని, దీనిపై కేసీఆర్, కేటీఆర్ స్పందించి తమకు తగిన న్యాయం చేయాలని నాయి బ్రాహ్మణులు డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న షాపు నిర్మాణ పనులు ఆపకుంటే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటానని పెట్రోల్ బాటిల్ వెంట తెచ్చుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. అక్కడున్న పోలీస్ సిబ్బంది పెట్రోల్ బాటిల్ లాక్కొని సర్ది చెప్పే ప్రయత్నం చేయడం జరిగింది. ఇతర కులాల వారు, కార్పొరేట్ సంస్థల వారు తమ కులవృత్తిని దొంగ దెబ్బ తీసి మమ్మల్నిరోడ్డు పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి మంత్రసాని పాత్ర కార్పొరేట్ సంస్థలు నిర్వహిస్తారా అని నిలదీశారు. పురుడు చేసి, పుట్టి వెంట్రుకలు తీస్తారా అని ప్రశ్నించారు. పెళ్లిళ్ల కార్యక్రమాలు మైలపోలు చేస్తారా అని అన్నారు. కర్మకాండ కార్యక్రమంలో పాల్గొని గుండ్లు చేస్తారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమాలు చేసి మా వృత్తిలోనికి రావాలని సవాల్ విసిరారు. నాయి బ్రాహ్మణులకు పోలీసులు సర్ది చెప్పారు. కుల వృత్తిని నమ్ముకొని బతుకుతున్న మాలాంటి వారి పొట్ట కొట్టొద్దని వేడుకొన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుమతులు ఇవ్వద్దని ప్రభుత్వాన్ని కోరారు. ధర్నా నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులను సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాచమల బాలకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్, గడ్డి అన్నారం రాము, చైతన్యపురి డివిజన్ అధ్యక్షులు గొలనుకొండ అశోక్, క్షౌర వృత్తిదారుల ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేశం, అల్కాపురి రవికిరణ్, శ్రీనివాస్, ప్రసాద్ తరలివచ్చారు.

మోడీ దేశానికా, గుజరాత్ రాష్ట్రానికా ప్రధాని...?

ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

దేశ ప్రధాని నరేంద్రమోడీ తన రాష్ట్రానికి తన స్నేహితుడు ఆదానీ కోసం చేస్తున్న విదేశీ పర్యటనలు, స్వదేశానికి వస్తున్న విదేశీ ప్రధానుల పర్యటనలు కేవలం గుజరాత్ చుట్టే తిరుగుతున్నాయని, ప్రధాని మోడీ దేశానికి ప్రధానా, కేవలం గుజరాత్ కేనా అని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు డాక్టర్ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పిస్తా హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన స్నేహితుడైన ఆదాని కోసం అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని, నేడు జరిగే ఆస్ట్రేలియా-ఇండియా టెస్ట్ మ్యాచ్‌కు టాస్ చేసి ప్రారంభించి, ఆ దేశంలోని బొగ్గు గనులు ఆదానికి ఇప్పించి మనదేశంలో వాడకంలోకి తీసుకురావాలనే దురుద్దేశంతోనే ప్రధానమంత్రి ఈవిధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఈడీ నోటీసులతో బెదిరింపులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హస్తినపురం కార్పొరేటర్ సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్లు జిట్టా రాజశేఖర్ రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాసరావు, కొప్పుల విఠల్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్, బిచినేపల్లి వెంకటేశ్వరరావు, గజ్జల మధుసూదన్‌రెడ్డి, చెరుకు ప్రశాంత్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి

చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

నవతెలంగాణ-సరూర్‌నగర్



రాష్ట్రంలోని దేవాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. గురువారం ఆర్కే పురంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా ముందుగా ఉప్పల శ్రీనివాస్ గుప్తని టెంపుల్ చైర్మెన్ జగిని రమేష్ గుప్త, దేవాలయ కమిటీ సభ్యులు, పండితులు, పూజారులు కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ట్రస్ట్ చైర్మెన్, సభ్యులు కలిసి వారిని శాలువతో ఘనంగా సన్మానించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆశీస్సులు పొందడం కోసం రావడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగాణ కోసం బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్ర ప్రజలు అంతా సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పాడి పంటలతో విలసిల్లాలని, ప్రజలందరూ ఆనందంగా వుండాలని దీవించాలని ఆంజనేయ స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ రంగారావు, రాజు శ్రీవాస్తవ, దేవాలయ కమిటీ సభ్యులు, పండితులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికే ఈటెక్ సంప్రది

నవతెలంగాణ-ఘట్‌కేసర్

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికే కళాశాలలో ఈ టెక్ సంప్రదిని నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మెన్ నల్ల నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల చౌదరిగూడ గ్రామపంచాయతీ నల్ల నర్సింహారెడ్డి కళాశాలలో టెక్ సంప్రతి, ఫార్మ సంప్రతి అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ నల్ల నర్సింహారెడ్డి, డైరెక్టర్ సి.వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతలు గాంచిన వివిధ కంపెనీల సీఈఓలను మేనేజింగ్ డైరెక్టర్లు దాదాపు 2500 మంది విద్యార్థులు టెక్నికల్ ఫెస్ట్‌లో పాల్గొంటున్నారని తెలిపారు.





ఈ ఫెస్టివల్‌లో పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్ టెక్నికల్ క్విజ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలు 9.10.11 వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. కల్చరల్ యాక్టివిటీస్‌లో 600 మంది విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. ఈ 600మంది విద్యార్థులు వెస్టర్న్ సంప్రదాయ పద్ధతిలో టాలెంట్‌ను నిరూపించుకుంటారని అన్నారు. 15 రోజుల నుండి వివిధ రకాల స్పోర్ట్స్ కండక్టు చేస్తున్నామని తెలిపారు. వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిలైట్ కంపెనీ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ కళాశాల చైర్మెన్ నల్ల నరసింహారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ సివి కృష్ణారెడ్డి, వైస్ చైర్మెన్ నల్ల ప్రశాంత్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ కోటమర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐసీసీ మహిళా టీ20 వరల్డ్ కప్‌లో ఒక బిలియన్ రీల్స్ ప్రసారంపై వేడుక

నతెలంగాణ- హైదరాబాద్

ఐసిసి మహిళా టి20 వరల్డ్ కప్ లో ఒక బిలియన్ రీల్స్ ప్రసారాన్ని భారతీయులు వేడుక చేసుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముందు, దక్షిణాఫ్రికాలో జరిగిన ఐసిసి మహిళల టీ20 ప్రపంచ కప్ లో భారతదేశానికి చెందిన క్రీడాకారిణులు, జట్టు జరుపుకున్న వేడుకలకు సంబంధించిన కొన్ని అంశాలను పంచుకున్నారు. స్మృతి మంధాన అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడాకారిణులలో టోర్నమెంట్ మొత్తంలో భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంలో ఇన్స్టాగ్రామ్లో ఉంచిన రీల్కు బిలియన్కు పైగా వీక్షణలతో పాటు, అత్యంత ప్రజాదరణను దక్కించుకుంది. ఈసందర్భంగా ఫేస్బుక్ ఇండియా (మెటా) ఉపాధ్యక్షురాలు సంధ్యా దేవనాథన్ మాట్లాడుతూ... ప్రజలు తమను తాము వ్యక్తీకరించుకునేందుకు, ఒకరికొకరు మద్దతు ఇచ్చుకునేందుకు తమ ప్లాట్ఫారమ్లు మద్దతు ఇస్తున్నాయని తెలిపేందుకు తాము సంతోషిస్తున్నామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, ఇది చాలా కీలకమైనదని భావిసున్నామన్నారు. ఎందుకంటే మీరు వినియోగదారులైనా, సృష్టికర్త అయినా, వ్యాపార యజమాని అయినా, క్రీడాకారిణి అయినా లేదా అభిమాని అయినా మహిళలకు సాధికారత కల్పించాలని తాము విశ్వసిస్తున్నామన్నారు. సంప్రదాయకంగా పురుషులు ఆధిపత్యం చెలాయించే క్రీడలో దేశ ప్రజలందరూ మహిళలకు మద్దతునిచ్చిందన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ హత్య కేసులో సంచలన విషయాలు..

- వైరలవుతున్న హరిహర కృష్ణ, అతని ప్రియురాలి స్టేట్‌మెంట్‌లు
- ముగిసిన హరిహర కృష్ణ పోలీస్ కస్టడీ

నవతెలంగాణ-హయత్‌నగర్

అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు గత నెల 17న తన ప్రియురాలి కోసం స్నేహితుడిని దారుణంగా హత్య చేసిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. తన ప్రియుడు హత్య చేసిన విషయం తెలిసినా.. ఆ మరుసటిరోజే హరిని కలిసినా, ఆ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా దాచి పెట్టినట్టు నిందితుడి ప్రియురాలు ఒప్పుకుంది. నిందితుడు హరిహర కృష్ణ, అతని ప్రియురాలు విచారణలో చెప్పిన విషయాలు వైరలవుతున్నాయి.

హరిహర కృష్ణ విచారణలో చెప్పిన విషయాలు అతని మాటల్లో.. 'నేను ఇంటర్ 2017-2019 మధ్య దిల్‌సుఖ్‌నగర్‌లోని ఐడియల్ జూనియర్ కాలేజ్‌లో చదువుకున్నాను. నవీన్ నాకు ఇంటర్ సెకండ్ ఇయర్‌లో పరిచయం అయ్యాడు. తర్వాత నవీన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో, నేను అరోరా ఇంజనీరింగ్ కాలేజ్‌లో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్నాము. నవీన్‌కు ఒకమ్మాయి (ప్రస్తుతం హరి ప్రియురాలు) పరిచయం అయ్యాక ఇద్దరూ ప్రేమించుకున్నారు. ఇద్దరూ ఆ విషయాలు అన్నీ నాకు చెప్పేవారు. అయితే నవీన్ ఇంకో అమ్మాయితో తిరుగుతున్నాడు అని ఆమె గొడవపడి అతనితో సరిగ్గా మాట్లాడలేదు. ఆమె అంటే నాకు చాలా ఇష్టం. వారిద్దరూ విడిపోయారని తెలిసి 9 నెలల క్రితం తాను ఆ అమ్మాయిని ప్రేమిస్తున్నాను అని చెప్పగా ఆమె కూడా ఒప్పుకుంది. నవీన్ అప్పుడప్పుడు అమ్మాయికి కాల్ చేసి, మెసేజ్‌లు చేస్తూ ఇబ్బంది పెట్టేవాడు. నవీన్ ఫోన్ చేసినా ఆమె మాట్లాడేది కాదు. నవీన్ మీద కోపంతో అతన్ని చంపాలని మూడు నెలల క్రితం డిసైడ్ అయ్యాను. రెండు నెలల కిందట మలక్‌పేట డీ మార్ట్‌లో ఒక కత్తి, మెడికల్ షాప్‌లో రెండు జతల ప్లాస్టిక్ గ్లౌజ్‌లు కొన్నాను. అవి నా బ్యాగ్‌లో దాచాను. జనవరి 16న మా ఇంటర్ ఫ్రెండ్స్ అంతా కలుసుకోవాలని అనుకున్నాము. కుదిరితే అదే రోజు నవీన్‌ను హత్య చేయాలని అనుకున్నా. కానీ ఆ రోజు అందరూ కలవడానికి కుదురలేదు. ఫిబ్రవరి17న ఉదయం 9గంటలకు నవీన్ నాకు కాల్ చేసి హైదరాబాద్ వస్తున్నానని చెప్పాడు. తరువాత ఎల్‌బీనగర్‌లో వున్నాను అని చెప్పాడు. దాంతో నేను, నా స్నేహితుడు జీవన్ బైక్‌పై వెళ్లి పిక్ చేసుకున్నాము. నాగోల్‌లో భోజనం చేశాక జీవన్ వెళ్లిపోయాడు. నేను, నవీన్ మలక్‌పేటలోని మా ఇంటికి వెళ్లాము. ఆ రోజు రాత్రి నవీన్ హాస్టల్‌కు వెళతాను అంటే నేను కూడా వస్తా అని చెప్పి నవీన్‌ను చంపటానికి ఇదే మంచి ఛాన్స్ అనుకున్నాను. అయితే నా ఫోన్ నుంచి నవీన్ నా ప్రియురాలికి కాల్ చేసి 6,7 నిముషాలు మాట్లాడాడు. ఆ తరువాత రాత్రి 11 గంటలకు పెద్ద అంబర్‌పేట అవుటర్ దాటగానే ఈటైంలో అంత దూరం వద్దు అని చెప్పి మందు తాగాము. ఆ తరువాత ఆ అమ్మాయి గురించి నీకు ఒక విషయం చెప్పాలని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాను. నేను ఆమెను ప్రేమిస్తున్నానని.. ఆమెకు ఫోన్లు చేసి ఎందుకు ఇబ్బందిపెడుతున్నావు అని ప్రశ్నించాను. వెంటనే నవీన్ నన్ను చేతులతో కొట్టాడు. నేను అతన్ని బలంగా కొట్టి గొంతు నులిమి చంపేశాను. ఆ తర్వాత నా బ్యాగులో ఉన్న కత్తితో నేను ప్రేమించిన అమ్మాయిని ఇబ్బంది పెడతావా అంటూ కోపంతో ఛాతి భాగం నుంచి పొట్ట భాగం వరకు అడ్డం పొడుగు కోసేసి అతని గుండెను శరీరం నుండి వేరు చేశాను. నా ప్రియురాలిని శారీరకంగా కలుస్తావా అని అతని మర్మాంగాన్ని కోసేసి ఆ తర్వాత శవాన్ని చెట్లపొదల్లో పడేసాను. నవీన్ శరీర భాగాలన్నీ ఓ బ్యాగులో వేసుకొని బ్రాహ్మణపల్లి వైపు వెళ్లాను. అతని సెల్ ఫోన్‌ని రోడ్డు పక్కన పడేశాను. శరీర భాగాలను రాజీవ్ గృహకల్ప వెనకాల చెట్లపొదల్లో పడేసాను. బ్రాహ్మణపల్లిలో నేను నా ఫ్రెండ్ హసన్ ఇంటికి వెళ్లాను. ప్లాస్టిక్ బియ్యం సంచిని బాత్రూంలోకి తీసుకెళ్లి అతనికే తెలియకుండా రక్తంతో ఉన్న నా బట్టలు విప్పేసి సంచిలో వేసి బాత్రూంలో ఉన్న హసన్ బట్టలు వేసుకున్నాను. తర్వాత నేను నవీన్‌ను హత్య చేసిన సంగతి హసన్‌కు చెప్పాను అప్పుడు హసన్ నన్ను తిట్టి పోలీసులకు లొంగిపోవాలని చెప్పాడు. ఇప్పుడు చీకటి అయింది ఉదయం వెళ్తాను అని అతనికి చెప్పాను. అతను వద్దు అని చెప్పిన వినకుండా నేను అక్కడే ఆరోజు రాత్రి పడుకుని మరుసటి రోజు ఉదయం లేచి నేను పోలీసులకు లొంగిపోతానని చెప్పి రక్తంతో ఉన్న నా బట్టలు, షూస్, బ్యాగును సాగర్ కాంప్లెక్స్ బస్ స్టాప్ వద్ద రోడ్డు పక్కన చెత్తకుప్పలో పడేశాను. ఉదయం 10 గంటలకు నా ప్రియురాలికి ఫోన్ చేసి రోడ్డు మీదకి రమ్మన్నాను. అప్పుడు నవీన్‌ను చంపిన విషయాన్ని చెప్పాను. ఆమె నన్ను తిట్టి మందలించింది. తర్వాత నేను వరంగల్‌లో ఉన్న మా నాన్న దగ్గరికి వెళ్లి విషయాన్ని చెప్పాను. నాన్న నన్ను పోలీసుల ముందు లొంగిపోవాలని చెప్పాడు. అనంతరం ఫిబ్రవరి 24న హసన్ ఇంటికి రాగా పోలీసు వారు నీ గురించి నన్ను అడుగుతున్నారు ఇంకా ఎందుకు పోలేదు అని నన్ను నిలదీశాడు. దాంతో నవీన్ శరీర భాగాలు పడేసిన ప్రాంతానికి వెళ్లి ఆ సంచిని తీసుకొని హత్య చేసిన స్పాట్‌కి వచ్చాను. అక్కడే శరీర భాగాలన్నీ కాల్చేశాను. ఆ తర్వాత అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల ముందు లొంగిపోయాను.



ఇక ఈ కేసులో హరి హరకృష్ణ ప్రియురాలు రిమాండ్‌లో చెప్పిన విషయాలు ఆమె మాటల్లో..

'ఇంటర్ చదువుతున్నప్పుడే నవీన్, నేను ప్రేమించుకున్నాం. నవీన్, నేను చాలాసార్లు మా ఇంట్లో కలుసుకునేవాళ్లం. నవీన్ నేను గొడవ పడితే హరిహర కృష్ణ మాకు సర్ది చెప్పేవాడు. గొడవ జరిగినప్పుడల్లా హరిహర కృష్ణతో చెప్పుకునే దాన్ని. నవీన్ నాకు దూరం అయ్యాక హరిహర కృష్ణ నన్ను ప్రేమిస్తున్నానని చెప్పాడు. నవీన్ నాతో మాట్లాడడం నచ్చని హరి హరకృష్ణ ఒకసారి నవీన్‌ను చంపేసి నిన్ను కిడ్నాప్ చేసి ఎక్కడికైనా దూరంగా తీసుకెళ్తానని చెప్పాడు. ఎందుకు ఇలా మాట్లాడుతున్నావు అని నేను మందలిస్తే సరదాగా అన్నాను అన్నాడు. కొన్ని రోజుల తర్వాత హరిహర నన్ను వాళ్ళ ఇంటికి తీసుకెళ్లి నవీన్‌ను చంపడానికి కొన్న కత్తిని, గ్లౌజ్ తీసి నాకు చూపించాడు. నేను నమ్మలేదు. ఎందుకు అలా మాట్లాడుతున్నావు.. అలాంటివి చేయకు జైలుకు వెళ్తావు అన్నాను. నేను అతనితో మాట్లడట్లేదుగా.. అతనే నన్ను మరిచిపోతాడు అని చెప్పాను. దాంతో హరి సరదాకి అన్నాను అని చెప్పాడు. జనవరి 15న హరి నాకు ఫోన్ చేసి తన గెట్ టుగెదర్ పార్టీ 16న చేసుకుంటున్నాము అని చెప్పాడు. కానీ వారి పార్టీ క్యాన్సల్ అయిందని, మరుసటి రోజున నాకు హరి ఫోన్ చేసి చెప్పాడు. ఫిబ్రవరి 17న ఉదయం 9:40 గంటలకి నవీన్ తన ఫోన్ నుంచి హైదరాబాద్ వస్తున్నాను అని మెసేజ్ చేశాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే హరి నాకు ఫోన్ చేసి నవీన్ వస్తున్న విషయం చెప్పాడు. నవీన్ కాల్ చేస్తే నేను వేరే వాళ్లతో రిలేషన్‌లో ఉన్నానని చెప్పమనగా అలాగే చెప్పాను. ఎందుకు అలా చేస్తున్నావ్ అని నవీన్ అంటుండగానే నేను ఫోన్ కట్ చేశాను. ఆ తర్వాత హరి నాకు కాల్ చేసి నవీన్ ఇంక నీతో మాట్లాడడు అని అంటే నేను సరే అన్నాను. మరుసటి రోజు ఫిబ్రవరి 18న ఉదయం 8 గంటలకు హరి నన్ను కలవాలని నాకు మెసేజ్ చేశాడు. శివరాత్రి రోజున ఉదయం 9:30కి వనస్థలిపురం నాగార్జున స్కూల్ పక్కన ఉన్న గల్లీలో రోడ్డుమీద హరిని కలిశాను. అప్పుడు హరి పాత బట్టలు వేసుకుని రాగా ప్రశ్నించగా నవీన్‌ను చంపిన విషయం, హసన్‌తో కలిసి నవీన్ అవయవాలు వారి ఇంటికి దూరంగా చెట్లలో పడేసినట్టు తెలిపాడు. ఎందుకు అలా చేశావు, వేరే లాగా మాట్లాడుకుని ఉండొచ్చు కదా అని అన్నాను. ఆ తర్వాత హరి వరంగల్ వెళ్తాను డబ్బులు కావాలి అని అడిగితే నేను హరికి రూ.1500 ఇచ్చాను. ఈ విషయం నేను నవీన్ స్నేహితులకు కానీ పోలీసులకు కానీ ఎవరికి చెప్పకుండా దాచి పెట్టాను. ఫిబ్రవరి 20న నేను కాలేజీకి వెళ్లి మధ్యాహ్నం తిరిగి ఇంటికి వెళుతుండగా హరి నాకు ఫోన్ చేసి ఎల్బీనగర్ బస్ స్టాప్‌లో నన్ను కలిశాడు. నవీన్ నన్ను బండిమీద ఎక్కించుకుని బి.ఎన్.రెడ్డి నగర్ మీదుగా సాగర్ కాంప్లెక్స్ దగ్గర చెత్త పడేసిన చోటకు తీసుకెళ్లి హరి బట్టలు పడేసింది చూపించాడు. అక్కడి నుండి రాజీవ్ గృహకల్ప దగ్గర బ్యాగు పారవేసిన ఏరియాను, దాని తర్వాత బ్రాహ్మణపల్లి దగ్గర ఒక కంపెనీ పక్కన నవీన్ తలను, అతని ప్యాంటు, కత్తిని, సెల్ ఫోన్ పడేసిన స్థలమని దూరం నుంచి నాకు హరి చూపించాడు. తర్వాత అబ్దుల్లాపూర్‌మెట్‌లో అమత ఫ్యామిలీ ధాబాలో నేను, హరి ఇద్దరం సాయంత్రం 4:30 గంటలకు బిర్యాని తిన్నాము. అక్కడి నుంచి తిరిగి వస్తూ నవీన్‌ను చంపిన ప్లేస్ ఇటువైపు అని దారిలో నాకు చూపించి, నన్ను మా ఇంటి దగ్గర దింపేసి వెళ్లిపోయాడు. నాకు నవీన్ వాళ్ల ఫ్రెండ్ తరుణ్ కాల్ చేసి నవీన్ ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుంది, నిన్న హైదరాబాద్‌కి వాళ్ళ ఇంటర్ ఫ్రెండ్‌ని కలవడానికి వచ్చాడు నీకేమన్నా కలిసిండా అని అడిగాడు నాకు తెలియదు అని చెప్పాను. మీ కామన్ ఫ్రెండ్ ఎవరో ఉన్నారంట అతని ఫోన్ నెంబర్ ఇవ్వమని అడిగితే నేను హరి ఫోన్ నెంబర్ మెసేజ్ చేసాను. ఫిబ్రవరి 21రోజు ఉదయ నవీన్ వాళ్ళ మామ హరికి ఫోన్ చేసి అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇద్దాము హరిని రమ్మని చెప్పాడని హరి నాకు చెప్పాడు. హరి తన ఫోన్ స్విచాఫ్ చేసుకుంటాను అని చెప్పాడు. ఏదైనా ఉంటే హసన్‌తో ఫోన్లో టచ్‌లో ఉండమని హరి చెప్పాడు. అదే రోజు సాయంత్రం మళ్లీ తరుణ్ నాకు కాల్ చేసి నవీన్ గురించి ఏమైనా తెలిసిందా అని అడిగితే నాకు తెలియదు అని చెప్పినా. మా బావ భూపాల్ రెడ్డికి నవీన్ అనే అబ్బాయి తప్పిపోయాడు. నా ఫ్రెండ్స్ ఫోన్ చేస్తున్నారు అని చెప్పాడు. అప్పుడు మరల నవీన్ వాళ్ళ మామ నాకు ఫోన్ చేయగా మా బావ భూపాల్ రెడ్డి నా ఫోన్ తీసుకొని అతనితో మాట్లాడి మీ అబ్బాయి గురించి మాకు తెలియదు నేను అడ్వకేట్‌ని పదేపదే అమ్మాయికి ఫోన్ చేసి ఇబ్బంది పెట్టకండి అని చెప్పాడు. ఆ తర్వాత నాకు ఎవరు ఫోన్ చేయలేదు. ఫిబ్రవరి 23న నేను హసన్‌కు కాల్ చేసిన. హరి మిస్సయినాడని, వాళ్ళ అక్క బావ మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చారు. వాళ్లని, నన్ను పోలీస్ స్టేషన్‌కి పిలుస్తున్నారు నేను కూడా వెళ్తున్నాను ఫోన్‌లో ఏదైనా చాట్ ఉంటే డిలీట్ చెయ్ నిన్ను కూడా పోలీస్ స్టేషన్‌కు పిలుస్తారేమో అని హసన్ చెప్పాడు. అప్పుడు నేను కొంత చాట్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో డిలీట్ చేశాను. 24 ఫిబ్రవరి రోజున నా ఫ్రెండుకి హసన్ నుంచి ఇన్‌స్టాగ్రాంలో ఒక మెసేజ్ వచ్చింది. నన్ను ఎవరికి ఫోన్ చేయవద్దు అని.. ఎవరితో మాట్లాడవద్దు అని.. హరి గురించి ఎవరైనా అడిగితే తెలియదు అని చెప్పమన్నాడు. నా ఫ్రెండ్ నాకు అదే చెప్పింది. సుమారుగా 8:30 గంటలకు నేను, నా ఫ్రెండ్ ఎన్జీవోస్ కాలనీ బస్టాప్ వద్దకు హరి వచ్చి నన్ను కలిశాడు. పోలీసుల వద్ద లొంగిపోతున్నట్లు చెప్పాడు. నా ఫోన్ నుండి హసన్‌కి ఫోన్ చేసి బ్రాహ్మణపల్లి గేట్ దగ్గరికి రమ్మని చెప్పి నా దగ్గర నుండి వెళ్లిపోయాడు. హరి మధ్యాహ్నం ఒంటిగంటకు కాల్ చేసి నన్ను హస్తినాపురం బస్ స్టాప్ వద్ద ఉండమంటే నేను అక్కడ వెయిట్ చేశాను. హరి వచ్చి నన్ను కలిశాడు. అక్కడ హరి నన్ను కలిశాక నవీన్ తల, అతని భాగాలు బట్టలు తీసుకెళ్లి అతనిని చంపిన దగ్గరనే వేయి లేదంటే మాపైన కూడా అనుమానం వస్తది అని హసన్ చెప్పినట్టు హరి నాతో అన్నాడు. హరి, హసన్ ఇద్దరూ కలిసి రాజీవ్ గృహకల్ప వెనకాల పడేసిన బ్యాగు దగ్గరికి వెళ్లి ఇద్దరూ బ్యాగు తీసుకుని తిరిగి బ్రాహ్మణపల్లి దగ్గర ఉన్న కంపెనీ దగ్గరికి వెళ్లారు. అక్కడ నవీన్ కుళ్ళిపోయిన తలని, హసన్ ఖాళీ ప్లాస్టిక్ బియ్యం సంచిలో పడేసి రమ్మని చెప్పినాడు. ఆ సంచిని నవీన్ అవయవాలతో ఉన్న బ్యాగ్‌ని హరి ఒక్కడే తీసుకొని బండిమీద వెళ్లి నవీన్‌ని హత్య చేసిన ప్లేస్‌కు వెళ్లి అక్కడ అతని తలను, మొండెం దగ్గర పడేసినాడు అని నాతో హరి చెప్పాడు. అక్కడి నుండి హరి తన బండి బాగా దుర్వాసన వస్తుందని సాయిబాబా గుడి దగ్గర ఉన్న బైక్‌సర్వీసింగ్ పాయింట్‌లో సర్వీసింగ్‌కి ఇచ్చినానని నాతో చెప్పాడు. ఇద్దరం కలిసి మా ఇంటికి వెళ్ళాము. మా ఇంట్లో హరి స్నానం చేశాడు. మా బావ అడ్వకేట్ అయినందున అతనితో మాట్లాడాలని హరి చెప్పగా మా బావ భూపాల్ రెడ్డిని రోడ్డు మీదకు పిలిచి నవీన్ మర్డర్ గురించి చెబితే ఇది పెద్ద కేసు వెంటనే పోలీస్ స్టేషన్లో సరెండర్ కావాలని సలహా ఇచ్చాడు. హరి వెళ్లి అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్‌లో ఫిబ్రవరి 24న లొంగిపోయాడు' అని తెలిపింది. నవీన్ హత్య కేసులో ప్రధాన నిందితుడు హరిహర కృష్ణ పోలీస్ కస్టడీ ముగిసింది. కస్టడీ ముగియడంతో పోలీసులు హరిహర కృష్ణకు వైద్య పరీక్షలు నిర్వహించి జడ్జీ ముందు ప్రవేశపెట్టారు. హరిహర కృష్ణకు న్యాయమూర్తి 14రోజుల జ్యూడీషియల్ రిమాండ్ విధించారు.

నాచారం కార్పొరేటర్‌కు పితృ వియోగం



నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు శాంతికి పితృ వియోగం కలిగింది. ఆమె తండ్రి అయిటిపాముల విఠల్ గురువారం ఉదయం కన్నుమూశారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామానికి చెందిన జ్యోతిష్య పండితులు విఠల్ సిద్ధాంతి. 1946లో జన్మించిన ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె నాచారం కార్పొరేటర్ శాంతి. తండ్రి మరణంతో ఆమె శోకసముద్రంలో మునిగిపోయారు. అంత్యక్రియలకు మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్‌పేట హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, బీఆర్ఎస్ నాచారం డివిజన్ శ్రేణులు పాల్గొని శాంతి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు.

బాడీ బిల్డర్స్‌ను అభినందించిన నెమలి అనిల్



నవతెలంగాణ-నాచారం

బాడీ బిల్డింగ్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన మల్లాపూర్ క్యాస్ట్ గౌతం టీం బాడీ బిల్డర్స్ ప్రతినిధులకు యూత్ కాంగ్రెస్ నాయకుడు నెమలి అనిల్ అభినందనలు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండేందుకు బాడీబిల్డర్స్ ప్రాక్టీస్ ద్వారా ఎంతో దఢత్వంగా శరీర హావభావాలను ప్రదర్శిస్తారని తెలిపారు.. 2023 బాడీ బిల్డర్స్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ కిరణ్, తెలంగాణ శేఖర్, ఆలీ క్లాసిక్ గ్రేటర్ హైదరాబాద్ ప్రథమ స్థాయిలో నిలిచినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్థానిక యువకులు, కో బాడీబిల్డర్స్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో అధికారులు జాగ్రత్తగా విధులు నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్, ఏఆర్వో నర్సింహారెడ్డి
- మైక్రోఅబ్జర్వర్లు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఓపీవోల శిక్షణ కార్యక్రమం



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మహబూబ్ నగర్,రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాకు చెందిన మైక్రో అబ్జర్వర్లు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఓపీవోలు తమ విధులు ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. ఈనెల 13న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయంలతో కలిసి మైక్రో అబ్జర్వర్లు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఓపీవోలతో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికలకు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, ఏఆర్వో నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నియమితులైన మైక్రో అబ్జర్వర్లు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలు ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు.అధికారులు ప్రతి ఎన్నికను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, ఎన్నికల కమిషన్ నుంచి ఎప్పటికప్పుడు వచ్చే ఆదేశాలను క్షుణ్ణంగా చదవాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులపై ఎక్కువగా బాధ్యత ఉన్నప్పటికీ, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు కూడా అన్ని అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఏదైనా కారణాలతో ప్రిసైడింగ్ అధికారి ఎన్నికలు నిర్వహించలేనట్టయితే అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి కూడా ఎన్నికలు నిర్వహించే విధంగా సంసిద్ధంగా ఉండాలన్ని సూచించారు. ప్రతీ ఎన్నికల మాదిరిగానే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా నిర్వహించాలన్నారు. అధికారులు చేయాల్సినవి చేయకూడని అంశాలను క్షుణ్ణంగా తెలుసుకొని జాగ్రత్తగా ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆయా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పించడం జరిగిందని అదనపు కలెక్టర్, స్పష్టం చేశారు. జిల్లాలో 14 పోలింగ్ స్టేషన్లకుగాను 8 పోలింగ్ కేంద్రాలు కీసర డివిజన్ లో, మరో 6 పోలింగ్ కేంద్రాలు మల్కాజిగిరి డివిజన్ లో ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 6,536 మంది ఓటర్లు ఉన్నారని అందులో పురుషులు 3,038, మహిళా ఓటర్లు 3,498 మంది ఉన్నారని వివరించారు. ఓటింగ్, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇంకా ఏమైనా అంశాలు తెలియకపోయినా సందిగ్ధం ఉన్నా ముందుగానే వాటిని తెలుసుకోవాలన్నారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా సరి చూసుకొని ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, ఎన్నికల మైక్రో అబ్జర్వర్లు, ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

మహిళలు సమాజం లో ఆదర్శవంతంగా ఉండాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. మహిళా అధికారులకు చెస్, క్యారమ్, వీల్ చైర్ పోటీలు కూడా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, మహిళల పట్ల చెప్పేది ఒకటి చేసేది ఒకటి లాగా సాగుతున్నదన్నారు. ప్రస్తుతం దేశ రాష్ట్రపతిగా మహిళ ఉన్నా , వెనక్కి పోయి చూస్తే, ఎంత మంది ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా ఉండేవారో మనకు తెలియని విషయం కాదన్నారు. ఇప్పటికీ కొన్ని మధ్య ప్రాశ్చ్య దేశాలలో మహిళలు రాజకీయ పదవులకు పోటీ చేసే హక్కు లేదంటే మహిళల పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో స్పష్టమవుతోందన్నారు. వారితో పోల్చు కుంటే మనమే కొంత బెటర్ అన్నారు. ఎక్కడైతే స్త్రీలను పూజిస్తారో అక్కడ దేవతలు కొలువు దీరుతారని నానుడి ఉన్నా స్త్రీలను దేవతలుగా కాకపోయినా కనీసం వ్యక్తిగా నైనా గౌరవించాల్సిన అవసరం ఉందనీ ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా క్రీడా పోటిలలలో గెలుపొందిన మహిళలు అధికారులను అదనపు కలెక్టర్ సత్కరించి,



మెముంటోలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.వో లింగ్యా నాయక్ , జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ మూర్తి, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, జిల్లా సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ ఆఫీసర్ రాంచందర్ , స్పోర్ట్స్ ఆఫీసర్ బలరామరావు, లా ఆఫీసర్ చంద్రావతి, డీఈఓ విజయ కుమారి, ఉద్యాన శాఖ అధికారినీ నీరజా గాంధీ, జలవనరుల శాఖ అధికారి రేవతి, జిల్లా మత్స్య శాఖ అధికారినీ పూర్ణిమా సింగ్, లేబర్ ఆఫీసర్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు బాధ్యతగా విధులు నిర్వహిస్తే గుర్తింపు వస్తుంది

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి పుట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మహిళలు బాధ్యతగా విధులు నిర్వహిస్తే గుర్తింపు వస్తుందని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. గురువారంజిల్లా కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు వారు సన్మానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం జిల్లా ఆరోగ్యశాఖ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మహిళ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. మహిళలు గౌరవం, సంరక్షణ, మద్దతు ,ప్రేరణ అవసరం అని, నేటి స్త్రీ ఒకరిపై ఆధారపడిన ఆత్మ కాదు అని , ప్రతి విషయంలో స్వతంత్ర ,స్వావలంబన ప్రతీ రంగంలో రాణించే సామర్థ్యం ఉంది అని పేర్కొన్నారు.

జిల్లా ప్రజారోగ్య నర్సింగ్ అధికారిని శేషు పద్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మన్మధమ్మా , సీనియర్ అసిస్టెంట్ అనిత , పద్మ జిల్లా ప్రోగ్రామ్మె అధికారి(ఎన్ఎచ్ఎం) మంజుల రెడ్డి, ఎపిడెమియాలజిస్ట్ నాగ లక్ష్మి టైపిస్ట్ జేవీడీ మారుతీ, జిల్లా అకౌంట్స్ మేనేజర్ (ఎన్ఎచ్ఎం) శ్రీ విద్య, అకౌంటెంట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు దివ్య, సుప్రియ, నాల్గవ తరగతి ఉద్యోగులు అమరేశ్వరి, సరోజినియమ్మలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎక్స్‌టెన్షన్ మీడియా అధికారి వేణు గోపాల్ రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ పాలు బాయి ఈశ్వర్, సూర్య ప్రకాష్ , సూపర్‌వైజర్ శ్రీకాంత్ రెడ్డి , సీనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, గిరి కాంత్, జూనియర్ అసిస్టెంట్లు జేమ్స్ దాస్ , శ్రీకాంత్ , అక్షయ్, శ్రీచంద్ జిల్లా డేటా మేనేజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అభినందనీయం

- డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్



నవతెలంగాణ-జవహర్‌నగర్

అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అభినందనీయమని డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం కార్పొరేషన్‌లోని 8వ డివిజన్ సంతోష్‌నగర్ కాలనీవాసుల సొంత నిధులతో డిప్యూటీ మేయర్ సహకారంతో 100 మీటర్ల భూగర్భ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సమస్యలు లేని కార్పొరేషన్ తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, మంత్రి మల్లారెడ్డి సహకారంతో జవహర్‌నగర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. గతంలో ప్రగతికి దూరంగా ఉన్న కార్పొరేషన్.. నేడు ప్రగతి పనులతో విరాజిల్లుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, హహ్మద్సాధిక్, మల్లారెడ్డి, నర్సింహులు, చంద్రయ్య, భారతి, హారిక, కళావతి, రమా, కాలనీవాసులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

పన్ను వసూళ్ల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.గురువారం నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు, వ్యాపార లైసెన్స్ ఫీజులు వసూళ్లను బిల్ కలెక్టర్లు 100 శాతం వసూలు చేసేలా విధులు నిర్వహించాలన్నారు. సెలవు రోజులలో కూడా పన్నులు మున్సిపల్ కార్యాలయంలోనూ బిల్ కలెక్టర్ల వద్ద తీసుకోవలన్నారు. ప్రజలం దరూ ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకుని పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించవలసిందిగా పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణి రెడ్డి , కార్యాల యం మేనేజర్ చంద్రశేఖర్ ,బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

'అంధత్వ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..'

నవతెలంగాణ-నాచారం



కంటి వెలుగు ద్వారా అంధత్వ రహిత సమాజాన్ని నిర్మిద్దామని నాచారం ఓల్డ్ విలేజ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పడాల సాయి బాబాలు అన్నారు. నాచారం వెంకటేశ్వర భక్త సమాజంలో(కమ్యూనిటీ హాల్) ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగుల పరీక్ష కేంద్రాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాచారం ఓల్డ్ విలేజ్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ప్రతినిధులందరూ కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగుల కార్యక్రమాన్ని నాచారం ఓల్డ్ విలేజ్, అంబేద్కర్ నగర్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ పాండురంగం గౌడ్, శ్రీశైలం, యాదగిరి గౌడ్, జగన్నాథం, ఎల్లేహ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్లపైనే ఇసుక, కంకర..

- వాహనదారులు పోయేదెట్లా....?

నవతెలంగాణ- నేరేడ్ మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీల్లో నూతన ఇండ్ల నిర్మాణం చేపడుతున్న సమయంలో రహదారులపైనే ఇసుక ,కంకర , సిమెంట్ ఇతర సామగ్రి వేయడంతో ఆ దారిన వెళ్ళే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఇండ్ల యజమానులు తమ ఇష్టానుసారంగా వ్యవహరి స్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కొంత మంది నెలల తరబడి వీటిని రోడ్లు పైనే ఉంచడంతో రాత్రివేళ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్లపై భవన నిర్మాణ సామగ్రి వేయొద్దని, ఫిర్యాదు చేస్తే చర్యలు తీసు కుంటామని అధికారులు అంటున్నా ఆచరణలో ఎక్కడ ఇది అమలు కావడం లేదని పలువురు అంటున్నారు. రోడ్లు పైనే ఇసుక, కంకర, ఇటుక తదితర సామగ్రి ఏడాది పొడవునా దారులపై ఉంటుందని.. సంబంధిత అధికారులు మాత్రం పట్టించు కోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ సంఘాలు పిర్యాదు చేసిన చర్యలు కరవయ్యాయని వారంటున్నారు. కొన్ని చోట్ల దారి పైనే వాచ్‌మెన్ నివాసానికి గుడిసెలు వేస్తున్నారని, దాంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని చెబుతున్నారు. చాలా సార్లు వాహనదారులు, యజమానులకు మధ్య గొడవలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

జై జవాన్ కాలనీలో శ్రామిక మహిళ నాయకులకు సన్మానం



నవతెలంగాణ-కాప్రా

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జై జవాన్ కాలనీ రీడింగ్ రూమ్ హాల్ నందు మహిళా నాయకులకు సన్మానం చేశారు. మున్సిపల్ శ్రామిక మహిళ కె మాధవి, వికలాంగుల హక్కుల సాధన నాయకురాలు అమరావతి అమ్మ లకు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు పి.తిరుమలయ్య యాదవ్ మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల కోసం నిత్యం పోరాడుతున్న అమరావతి అమ్మకు, కాలనీ పరిశుభ్రంగా ఉంచడంలో ముఖ్యపాత్ర వహిస్తున్న మున్సిపల్ కార్మికురాలు కె మాధవిలకు కమిటీ తరపున సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. వీరిని గౌరవించి సన్మానం చేయడం అంటే మన మహిళలందరినీ మనం గౌరవించుకున్నట్టేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కాప్రా కార్యదర్శి పి వెంకట్, కాలనీ అసోసియేషన్ నాయకులు ఎస్ఎం సాహెబ్, జి సత్యనారాయణ,సలీం, కే నారాయణ, జీ ఆర్ రెడ్డి నగర్ అధ్యక్షులు అల్లారయ్య, మున్సిపల్ జవాన్ అశోక్ పాల్గొన్నారు.

భాగ్యశ్రీ శ్యాం కుమార్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-కంటోన్మెంట్



బోర్డు మాజీ సభ్యురాలు ప్యారసాని భాగ్యశ్రీ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్యవైశ్య సంఘ కమ్యూనిటీ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహిళల మధ్య కేక్ కట్ చేశారు అనంతరం సంబరాలు ప్రారంభించారు మహిళలు బతుకమ్మ దాండియా ఆడుతూ సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్ కుమార్, పాండు యాదవ్, బీఆర్ఎస్ నేత ముప్పిడి మధుకర్‌తో పాటు టీంశ్యామ్ అన్న యువసేన ఏడో వార్డు సభ్యులు, స్థానిక మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు గౌరవం ఇచ్చే సంస్కృతి తెలంగాణదన్నారు. కార్యక్రమంలో మహి ళలు, యువతులు భారీ సంఖ్యలో పాల్గొని నృత్యాలు చేశారు

మహిళలు అభివృద్ధి సాధించిన నాడే దేశం అభివృద్ధి

- ఎస్ఎంఎస్ ఫౌండర్, చైర్ ఉమెన్ మంజుల రావు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి సాధించిన నాడే దేశం అభివృద్ధి సాధ్యమని ఎస్ఎంఎస్ ఫౌండర్ ,చైర్ ఉమెన్ మంజుల రావు అన్నారు. భ్రమరాంబిక మల్లికార్జున మహిళ మండలి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అల్వాల్ రాజీవ్ గాంధీ వీకర్ సెక్షన్ లో ప్రపంచ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ..మారుతున్న కాలానికి అనుగుణంగా అటు రాజకీయాల్లో, ఇటు ఉద్యోగాల్లో, స్వయం ఉపాధిలో పురుషులకు ధీటుగా మహిళలు రాణిస్తూ తోటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. మహిళలరే మెరుగైన అవకాశాలు నిండుగా ఉన్నాయని, వారు ఏకతాటిగా ఉండాలన్నారు. మహిళలు ఎట్టి పరిస్థితుల్లో నూ ఆ ధైర్య పడద్దన్నారు. ధైర్యంగా ఉండి మీరు ఎంచుకున్న రంగంలో రాణించాలని చెప్పారు. ఒకరికొకరు సహాయ సహకారం అందించుకోవాలని సూచించారు. భర్తతో ప్రేమ భావం కలిగి ఉండి, అన్యోన్యంగా మసలు కోవాలని కోరారు. మహిళా మండలి అధ్యక్షురాలు జ్యోతి యాదవ్ ఆధ్వర్యంలో అతిథులను, జీహెచ్ఎంసి ఆర్‌పీలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరి, శకుంతల నాయుడు, బబిత ,శారద ,రమాదేవి, కుసుమా గాంధీ ,నీతా గ్లోరీ, షీలా ,పుష్ప, రాజకుమారి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



ఆలయాన్ని తెరిపించాలంటూ మంత్రిని కలిసి వినతి

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డ్ ఏడో వార్డులోని లాల్‌బజార్‌లో హనుమాన్ ఆలయాన్ని తెరిపించాలని, ఆలయానికి దారిని ఏర్పాటు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు రంగ రవీంద్ర గుప్తా గురువారం మంత్రి హరీశ్‌రావును, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను కలిసి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 150 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఈ హనుమాన్ దేవాలయానికి భక్తులను పోనీయకుండా ఆర్మీ అధికారులు వెనుకదారి మూసేశారని ఆరోపించారు. దాంతో భక్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ఆ దారిని తెరిపించాలని కోరారు. కలెక్టర్‌కు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. ఆలయాన్ని తెరిపించి, ఆలయం దారిని తెరిపించేందుకు మంత్రి హామీ ఇచ్చారని రంగారావు తెలిపారు. కార్యక్రమంలో జార్జ్ పవన్ గౌడ్, అమిత్, వెంకట్, రాజేందర్ పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్‌కు సత్కారం



నవతెలంగాణ-ఓయూ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిని వారి క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆమెకు శాలువతో సత్కరించారు. అక్కడే ఉన్న పేద మహిళలను శాలువాలతో సన్మానించి పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగ రాష్ట్ర నాయకులు మోతే శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, మార్కెటింగ్ మాజీ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, శంకర్, నాను నాయక్, రాజ్ కిరణ్, రాజేష్ పాల్గొన్నారు.

కోఠి ఈఎన్‌టీ హాస్పిటల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కోఠి ఈఎన్‌టీ హాస్పిటల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో నర్సింగ్ సూపరింటెండెంట్ కస్తూరి దేవిని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, డాక్టర్ ఆనంద్ చారి తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

పర్మిట్ లేకుండానే పరుగులు..!

- రోడ్లపై యథేచ్ఛగా తిరుగుతున్న ఇతర రాష్ట్రాల క్యాబ్‌లు
- ప్రయివేటు క్యాబ్స్ సంస్థలతో అనుసంధానం
- ఉపాధి కోల్పోతున్న స్థానిక డ్రైవర్లు
- నియంత్రించడంలో ఆర్టీఏ విఫలం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇతర రాష్ట్రాలకు చెందిన క్యాబ్‌లు, ఇతర వాహనాలు నగరంలో యథేచ్ఛగా తిరుగుతున్నాయి. పర్మిట్‌లు తీసుకోకుండా మోటారు వాహన నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయి. సాధారణంగా ఇతర రాష్ట్రాలకు చెందిన రవాణా వాహనాలు హైదరాబాద్‌లో తిరిగేందుకు టెంపరరీ పర్మిట్‌లు తీసుకోవాలి. మొదట్లో ఇలాంటి పర్మిట్లు తీసుకుంటున్న వాహనదారులు ఇక్కడే తిష్టవేస్తున్నారు. కొంతమంది ఓలా, ఉబర్ క్యాబ్ కంపెనీల్లో నమోదై తిరుగుతున్నాయని, ఇతర పొరుగు రాష్ట్రాల వాహనాలకు అవకాశం ఇవ్వకూడదనే నిబంధనను ఆయా కంపెనీలు తుంగలో తొక్కుతున్నాయని తెలంగాణ ట్యాక్సీ అండ్ డ్రైవర్స్ జేఏసీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇదికాస్త గ్రేటర్ పరిధిలోని క్యాబ్‌లు, ఆటోల డ్రైవర్‌ల ఉపాధిపై ప్రభావం చూపిస్తోంది. కానీ ఇతర రాష్ట్రాల వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన రవాణాశాఖ పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో పొరుగు రాష్ట్రాల వాహనాలు అక్రమ రవాణా అడ్డూ అదుపు లేకుండా పోయింది. ప్రతీ మూడు నెలలకొకసారి క్రమం తప్పకుండా త్రైమాసిక పన్నులు చెల్లించి నిబంధనలకు అనుగుణంగా నడిపే బయటి వాహనాల అక్రమ రవాణాతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని పలువురు డ్రైవర్లు చెబుతున్నారు.

కరోనా కారణంగా గడిచిన మూడేండ్లుగా క్యాబ్ డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. గతంలో నగర రోడ్లపై ప్రతీరోజు సుమారు 80వేలకు పైగా క్యాబ్‌లు నడిచేవి. కోవిడ్ దెబ్బకు గ్రేటర్‌లోని ఐటీ కారిడార్‌లు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, హైటెక్ సిటీ తదితర ప్రాంతాలతో పాటు పర్యాటక స్థలాలకు రవాణా సేవలు స్తంభించిపోయాయి. ఫలితంగా క్యాబ్‌లు, మ్యాక్సీ క్యాబ్‌లపై ఆధారపడిన వేలాది మంది ఆ రంగాన్ని వదులుకున్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో సాధారణ పరిస్థితులు నెలకొంటున్న తరుణంలో బయటి వాహనాలు నగరంలోకి ప్రవేశించడం, వాటిపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో స్థానిక డ్రైవర్లు ఆదాయం కోల్పోతున్నారు. ఓలా, ఉబర్ సంస్థలు ఇలాంటి వాహనాలకు ఇష్టారాజ్యంగా యాప్ ఆధారిత అనుమతులు ఇచ్చేస్తున్నాయి. అక్రమ రవాణాపై ఆర్టీఏ అధికారులు సైతం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటోలు సైతం 1.20లక్షలకుపైగా ఉండగా.. వీటిలో 10-15 వేల వరకు ఇతర జిల్లాల ఆటోలు నగరంలో యథేచ్ఛగా తిరుగుతున్నాయని ఆటో సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఆర్టీఏ నిబంధనల ప్రకారం గ్రేటర్‌లోని ఆర్టీఏ కేంద్రాల్లో నమోదైన ఆటోలు మాత్రమే తిరగాలి. కానీ బయటి ఆటోలు యథేచ్ఛగా తిరుగుతున్నా వాటిని అడ్డుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆటో డ్రైవర్ల జేఏసీ నాయకుడొకరు ఆరోపించారు.

గిరాకీల కోసం స్థానిక డ్రైవర్ల ఎదురుచూపులు

అసలే వేసవి సీజన్. ఈ సీజన్‌లో ఎండ తీవ్రతగా ఎక్కువగా ఉంటుంది. గిరాకీల కోసం చాలామంది తెలంగాణ మాక్స్, క్యాబ్స్, టాక్సీ వాహన డ్రైవర్లు ఎదురు చూస్తూంటారు, కానీ పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటక వాహనాలు రాష్ట్రంలో ఓలా, ఉబర్, ఐటీలతో పాటు ట్రావెల్స్ కంపెనీలలో వ్యాపారం చేయడం ద్వారా స్థానిక డ్రైవర్లను కష్టాలకు గురిచేస్తున్నారని తెలంగాణ స్టేట్ ట్యాక్సీ అండ్ డ్రైవర్స్ జాక్ చైర్మెన్, కోచైర్మెన్ షేక్ సలావుద్దీన్, నగేష్ కుమార్, మహేందర్ రెడ్డి ఆరోపించారు. వాహనాలకు పన్నులు, బీమా కట్టి బుకింగ్‌లేక తెలంగాణ టాక్సీ డ్రైవర్లు ఆగమవుతుంటే, పొరుగు రాష్ట్రాల వాహనాలు సరిహద్దు పన్ను కట్టకుండా, సరియైన వాహనాల పేపర్లు లేకుండా, ఆన్‌లైన్‌లో వాహనాలు అటాచ్ చేసి ఓలా, ఉబర్, ఐటీ, ట్రావెల్స్, సెల్ఫ్ కార్ల పేరుతో తెలంగాణలో వాహనాలు నడిపిస్తున్నారని, అంతేకాకుండా ట్రాఫిక్ వారు ఇచ్చే మై వెహికల్ ఈజ్ సేఫ్ సర్టిఫికెట్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే తిరుగుతున్నారని, అలాంటి వాహనాలను ఇటీవలే మేడ్చల్ జిల్లా ఆర్టీఏ అధికారులు సీజ్ చేశారని వారు గుర్తుచేశారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కిడ్నీ సంరక్షణకు ముందస్తు జాగ్రత్తలు అవసరం

- నాన్ వెజ్, మద్యపానం, ధూమపానంకు దూరంగా ఉండాలి
- ప్రముఖ కిడ్నీ శస్త్ర వైద్య నిపుణులు డా.పూల. నవీన్ కుమార్

నవతెలంగాణ-ఓయూ

గురువారం ప్రపంచ కిడ్నీ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా హబ్సిగూడలో గల రిత్విక్ కిడ్నీ అండ్ ఆండ్రో కేర్ సెంటర్ కిడ్నీ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు, ఆ రంగంలో 15 సంవత్సరాల అనుభవం గల డా.పూల. నవీన్ కుమార్ కిడ్నీ పరమైన అనేక అంశాలపై నవతెలంగాణతో ముచ్చటించారు.



నవతెలంగాణ : కిడ్నీ దినోత్సవం ఉద్దేశం..?

డాక్టర్ నవీన్ కుమార్ : నానాటికి కిడ్ని వ్యాధిగ్రస్తులు పెరగడంతో వారిలో అవగాహన కల్పించాలని ఈ దినోత్సవం జరుపుకుంటున్నారు.ఈ సంవత్సరం ఆరోగ్యక రమైన కిడ్నీ అనే నినాదంతో ముందుకు పోతాన్నారు.

నవతెలంగాణ : కిడ్నీ సమస్యలు ఎక్కువగా ఎందుకు ఉత్పన్నం అవుతున్నాయి.?

నవీన్ కుమార్ : ప్రధానంగా షుగర్, బీపీ వలన ఈ కిడ్ని సమస్యలు వస్తున్నాయి. దాని అవగాహన ,నివారణ లో బాగంగా కిడ్నీ దినోత్సవం జరుపుకుంటున్నారు.

నవతెలంగాణ : కిడ్నీలు దెబ్బతిన టానికి ప్రధాన కారణాలు ?

నవీన్ కుమార్ : బీపీ,షుగర్ లు నియంత్రణలో లేక పోవడంతో పాటుగా కిడ్ని లో రాళ్ల రావడం వాటిని అశ్రద్ద చేయడం వల్ల కిడ్నీలో ఇన్ఫెక్షన్ రావడంతో కిడ్నీ సంబంధించిన సమస్యలు వస్తాయి. ఇక పెద్ద వయస్సులో ఉన్న వారికి " ప్రొటెస్ట్ గ్రంథి " పెరగడం వలన దానిని నుండి వచ్చే కిడ్నీ ఇన్ఫెక్షన్స్ వలన కూడా కిడ్నీ సమస్యలు వస్తాయి.ఫ్లోరైడ్, క్యాడ్మియం,సిలికా,లాంటి భార లోహాలు కలసి భూగర్భజల వినియెగం,ఎక్కువ సమయం నీరు తాగక పోవడం, వడదెబ్బ లాంటివి కిడ్నీ వ్యాధులకు దారి తీస్తాయి.యువత లో కూడా కిడ్నీ సమస్యలు తలెతున్నాయి.

నవతెలంగాణ : ఆరోగ్యవంతమైన కిడ్నీ కోసం ముందస్తుగా ఎలాంటి జీవనశైలి ఉండాలి ?

నవీన్ కుమార్ : నిత్యం క్రమం తప్పకుండ వ్యాయామం తో పాటుగా ఆహారపు అలవాట్లు మంచిగా ఉండాలి మద్యపానం, దూమపానం, మాంసాహారానికి కొంత వరకు దూరంగా ఉండాలి.కనీసం రోజుకు 3 నుండి 4 లిటర్స్ నీటిని తాగాలి.

నవతెలంగాణ : మనం తీసుకునే ఆహారంతో కిడ్నీ సమస్యలు ఎంత వరకు వస్తున్నాయి ?

నవీన్ కుమార్ : నేడు మనం తీసుకునే ఆహారం, పండ్లు, కూరగాయలు అన్ని కూడా మోతాదుకు మించి రసాయనిక మందులు వలన కూడా ఈ సమస్యలు మరింత గా వస్తున్నాయి.

నవతెలంగాణ : కిడ్నీ రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏంటి ?

నవీన్ కుమార్ : వీరిలో కొంతమందికి డయాలసిస్ పలు మార్లు రావడం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలా కొందరు వారి వారి ఆరోగ్య పరిస్థితి పట్టి డయాలసిస్ రావడం, ఇక కిడ్నీ లు మార్పిడిల సంఖ్య మరింతగా పెరిగింది ఇక ఈ వేసవికాలంలో పెరుగుతున్న ఎండలు దృష్టి లో ఉంచుకొని వాటర్ ఎక్కువగా తాగితే కిడ్నీ ల్లో రాళ్ల తయారీ కాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి. అందుకే ముందస్తుగా అన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవాలి, లేదంటే అనారోగ్య పరమైన ఇబ్బందులు ఎదురవ్వడం తప్పదు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు సంబంధించిన కాంట్రాక్టర్లు దృష్టి సారించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం కాచిగూడ డివిజన్ పరిధిలోని కుద్బిగూడలో రూ. 15 లక్షలతో వేయనున్న మంచి నీటి పైప్ లైన్ రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రయినేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్, సీనియర్ నాయకులు డాక్టర్ శిరీష ఓం ప్రకాష్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ సారథ్యంలో, మంత్రి కేటీఆర్ సహకారంతో అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు డివిజన్లలలో, గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో అభివృద్ధి పనులు జరుగుతు న్నాయని తమ ప్రభుత్వంలో ప్రజా సమస్యలకు తాత్కాలికంగా కాకుండా, దశల వారీగా శాశ్వత ప్రతిపాదికపైన పరిష్కారాలు అందిస్తున్నట్లు తెలిపారు. కుద్బిగూడలో ప్రారంభించిన ఈ పైప్ లైన్‌లు పూర్తి అవడంతో ప్రజలకు పరిశుద్ధమైన మంచి నీరు లభించడంతో పాటుగా, కలుషిత మంచి నీటి సమస్య డ్రయినేజీ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. అలాగే బస్తీలో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా మంచి నీరు, డ్రయినేజీ పైప్ లైన్ పనుల్లో నాణ్యత లోపం లేకుండా నిర్దేత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కాచిగూడ డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, సదానందు, బబ్లు, అంటో, రాకేష్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో కుట్టు శిక్షణా సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ డివిజన్‌లో గంగపుత్ర కాలనీలోని కమ్యూనిటీ హాల్ లో మహిళలకు కుట్టు శిక్షణా సెంటర్ ప్రారంభమైంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ జనని పాల్గొని కుట్టు మిషన్లను ఉచితంగా ఈ సెంటర్‌కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రీ భాయి పూలే కుట్టు సెంటర్ పేరుతో ఇక్కడి మహిళా సంఘం ద్వారా ప్రారంభ మవుతున్న ఈ కుట్టు సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. యూనియన్ బ్యాంక్ కూడా మహిళా సాధికారతకు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. డిప్యూటీ హెడ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, యూనియన్ బ్యాంక్ ఇకముందు కూడా కుట్టు నేర్చుకున్న మహిళలకు లోన్లు ఇచ్చి స్వంత మిషన్లు కొనుక్కొనేందుకు సహకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ రోహిణి మాట్లాడుతూ.. మహిళలు తమ స్వయం కృషితో జీవనం సాగించేందుకు యూనియన్ బ్యాంక్ ఇటువంటి పలు కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కె.నాగలక్ష్మీ ఏ పద్మ లక్ష్మిప్రవళిక,పుష్ప తదితర మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు



నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అందుకు ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు పోలీసు సిబ్బందితో అవగాహన కల్పించాలని ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు అన్నారు. ఈ మేరకు గురువారం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ వారితో పాటు , బేగంపేట టిటిఐ సిబ్బంది వెంకటప్రసాద్ ,నరసింహులు ఆధ్వర్యంలో ఎయిర్టెల్ హెడ్ ఆఫీస్ సిబ్బందితో వారు రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా నిర్వహించారు. స్టాప్ లైన్, ట్రిబల్ రైడింగ్, ట్రాఫిక్ పోలీసులు ఏ విధంగా రోడ్ల పై ట్రాఫిక్ నియంత్రణలు చేస్తారు వాటి గురించి చూపిం చారు. ముఖ్యంగా యువత సెల్‌ఫోన్ డ్రైవ్ చేస్తూ, రాంగ్ రూట్ పోవడం వల్ల యాక్సిడెంట్‌లు జరుగుతున్నాయని.. దాని వల్ల వారి అమూల్య మైన ప్రాణాలు పోగొట్టుకోని వారి కుటుంబాలలో విషాదఛాయలు నెలకొంటున్నాయని చెప్పారు. అతివేగంగా వాహనాలు నడపడం ప్రమాదకరమని.. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలి అని సూచించారు. ఇతరుల రక్షణకు వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో 100 మంది ఎయిర్‌టెల్ ఆఫీస్ సిబ్బందితో జరిగింది. చిన్న చిన్న సమ స్యల కు కూడా భయపడి, ప్రాణాలు తీసుకొవద్దని, ధైర్యంగా సమస్యలను ఎదురు కోవాలని ఏసీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారాయణమ్మ కళాశాలలో మహిళ నాయకులతో సమావేశం

నవతెలంగాణ-బంజారాహిల్స్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ఉమెన్ ఇన్ లీడర్‌షిప్ కాన్క్లేవ్ రూపంలో హైదరాబాద్‌లోని జి నారాయ ణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్‌లో 182 మంది మహిళా నాయకులు, లింగ న్యాయవాదులతో అతిపెద్ద సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ చైర్‌పర్సన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జి శ్రీవిద్యా రెడ్డి మహిళా సదస్సు సమ్మేళనానికి విశేష కృషి చేశారు. ఈ సదస్సులో ఆర్ట్స్, బిజినెస్, పాలసీ,టెక్ అకాడెమియా నాయకులు పాల్గొన్నారు.

ఈ సమ్మేళనాన్ని యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ప్యానెల్ చర్చల్లో తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ (ఐఏఎస్), యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, హరిచందన దాసరి (ఐఏఎస్) పాల్గొన్నారు.ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ సుమతి బడుగుల (ఐపీఎస్), బ్యూరోక్రాట్ల నుంచి దీపక్ తివారీ (ఐఏఎస్)కళల నుంచి, మిస్ ఇండియా 2021 మానస వారణాసి, నటీనటులు మహేశ్వరి కొండపర్తి ప్రదీప్,డిజైనర్ వరుణ్ చక్కిలం, పూజిత కృష్ణ - ఇండియన్ క్లాసికల్ డ్యాన్సర్, శ్రేయా చిలక్ - సంగీత విద్వాంసుడు, ఫోటోగ్రాఫర్ గాయ త్రి రెడ్డి, సందీప్ మొలుగు, మేకప్ ఆర్టిస్ట్, గిరిజన చెరియాల్ ఆర్టిస్ట్ పసుల హాజరై ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. కాన్క్లేవ్ చైర్‌పర్సన్ శ్రీవిద్యా రెడ్డి మాట్లాడుతూ... "మహిళా నాయకులు తమ స్ఫూర్తిదా యకమైన ప్రయాణాలు,విజయాలు వైఫల్యాలను పంచుకో వడానికి మన యువ తరాలను, ముఖ్యంగా అమ్మాయిలను తమను తాము నమ్ముకునేలా ప్రేరేపించడానికి ఒక వేదిక అవసరమని మేము గుర్తించాము' అన్నారు.

'65కి పైగా ఈవెంట్‌లను నిర్వహించి, 110 ప్లస్ మంది మహిళా నాయకులు, 1034 మంది ప్రతినిధులను ఆకర్షించి, 60 ప్లస్ లింగ వాదులను సంపాదించి, 48 సంస్థలతో భాగస్వామ్యమైన ఈ అద్భుతమైన సమ్మేళనాన్ని రూపొందించడానికి ఇది మాకు స్ఫూర్తినిచ్చింది. గత రెండు నెలలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో మా విద్యార్థి సంఘం కీలకపాత్ర పోషిస్తోంది. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఇలాంటి బృహత్తర కార్యక్రమం యువతులచే నడపబడటం హర్షణీయం' అని తెలిపారు.

'ఈ చైతన్యవంతమైన యువత కోసం మరిన్ని అవకాశాలను సృష్టించాలనే మా సంకల్పానికి ఇది మరింత బలం చేకూర్చింది. మేము దీన్ని కొనసాగిస్తాము. నాయకత్వంలో సమానత్వాన్ని ప్రోత్సహించడానికి, భవిష్యత్ తరాల మహిళా నాయకులకు స్ఫూర్తినిచ్చేందుకు అనేక మంది మహిళా నాయకులు, లింగ న్యాయవాదులు మా లక్ష్యంలో చేరారు. మా దార్శనికతను విశ్వసించినందుకు మా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిజి లార్సన్ - కీనోట్ స్పీకర్ మహిళా భద్రతా విభాగం అదనపు డిజిపి శిఖా గోయెల్ (ఐపీఎస్) సహా వక్తలందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం' అని వివరించారు.





నేడు చలో ఇందిరా పార్క్ జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఓయూ

యూనివర్సిటీలలో సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతన చట్టం జీవో నెంబర్ 60ను అమలు చేయాలని తెలంగాణ యూనివర్సిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ శుక్రవారం(నేడు) నిర్వహించనున్న చలో ఇందిరా పార్క్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉద్యోగులు,కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఓయూలో ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు టి.మహేందర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ. తెలంగాణలోని అన్ని యూనివర్సిటీలల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు దాదాపు 30 సంవత్సరాల నుంచి పనిచేస్తూ, కనీస వేతనాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీతో పాటు అన్ని యూనివర్సిటీలలో సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా కనీస వేతనాల చట్టం జీఓ నెంబర్ 60ను అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాలు దాటిన వారిని టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ అయిన వారికి ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు 6 నెలల వేతనం తో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, గ్రాట్యుటీ బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.బీజేపీ కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలకు నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని అన్నారు. యూనివర్సిటీలను, అందులో పనిచేసే కార్మికులను కాపాడుకోవాలనుకుంటే, నియంతృత్వ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్,ప్రధాన కార్యదర్శి సీతారాం,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు,సహాయ కార్యదర్శి ,అనసూయ,శివలు పాల్గొన్నారు.

సెక్షన్ 12(1) (సీ) ని వెంటనే అమలు చేయాలి

- డెమొక్రటిక్ సంఘం సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు బ్రహ్మచారి చైతన్య



నవతెలంగాణ-అడిక్‌మెట్

తెలంగాణలో విద్య హక్కు చట్టంలోని సెక్షన్ 12(1)(సీ)ని వెంటనే అమలు చేయాలి అని డెమొక్రటిక్ సంఘం సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు బ్రహ్మచారి చైతన్య డిమాండ్ చేశారు. డెమోక్రటిక్ సంఘం, సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో డెమొక్రటిక్ సంఘం అధ్యక్షులు సన్యాసి బ్రహ్మచారి చైతన్య హాజరై మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ ప్రకారం 6 నుంచి 14 ఏండ్ల మధ్య వయసు గల పిల్లలకు ప్రాథమిక విద్యా హక్కు ఉందన్నారు. ఈ ప్రాథమిక హక్కు మద్దతుగా ఉచిత , నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009లో పార్లమెంట్‌లో ఆమోదం పొందింది అని తెలిపారు. సెక్షన్ 12(1)(సి)ప్రకారం రాష్ట్రంలో గుర్తింపు పొందిన ప్రయివేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలు బలహీనమైన, వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలకు ప్రవేశస్థాయి తరగతులు చేర్చుకోవడం ప్రాథమిక చదువు పూర్తి అయ్యేవరకు ఉచిత విద్యను అందించడం తప్పనిసరి అన్నారు. కనీసం 25 శాతం వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సీపీసీఆర్) ప్రకారం ఆర్టీఏ చట్టంలోని సెక్షన్ ద్వారా అందరికీ సమ్మేళిత ప్రాథమిక విద్యను అందించడం ద్వారా మాత్రమే సమానత్వం సామాజిక న్యాయం ప్రజాస్వామ్యం విలువలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ చట్టం 2010 నుంచి అమలులోకి వచ్చినప్పటికీ ఈ చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం అసమర్థత వలన అమలు చేయకపోవడంతో బడుగు బలహీనమైన వెనుకబడిన సమూహాలకు చెందిన దాదాపు పది లక్షలకు పైగా పిల్లలు ప్రాథమిక హక్కులను ఉల్లంగించబడుతున్నాయన్నారు ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 .21 ఉల్లంఘనకు దారితీ స్తుందని తెలిపారు. భారతదేశంలో జరుగుతున్న అతిపెద్ద అన్యాయం ఏంటంటే పిల్లలకు నాణ్యమైన విద్యను పొంద డం అందించడంలో ప్రభుత్వాలు విఫలం అవడం అని తెలిపారు. విద్య హక్కులను సెక్షన్ 12(1) (సీ) ప్రతి బిడ్డకు సమాన అవకాశాన్ని కల్పిస్తుంది భారతదేశంలో మనకు నిజ మైన సమానత్వం ఉంటుందని నిర్ధారిస్తుందని తెలిపారు. విద్య హక్కు చట్టం సెక్షన్ 12(1)(సి)ని వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

గాజుల మధులతకు మహిళా శిరోమణి జాతీయ పురస్కారం

నవతెలంగాణ-హైదరాబాద్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే సంస్థ ఆధ్వర్యంలో గురువారం బాగ్ లింగంపల్లిలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాహిత్య విద్య సేవా రంగాలలో విశేష సేవలకు గాను ప్రముఖ కవి రచయిత ఉపాధ్యాయురాలు గాజుల మధులతకు మహిళా శిరోమణి జాతీయ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ రెట్టింపు ఉత్సాహంతో సాహిత్య రంగంలో మరిన్ని సేవలను అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరపల్లి నందా, సావిత్రిబాయి పూలే సంస్థ చైర్మెన్ మీనుగా గోపి ,తెలంగాణ లాయర్స్ ఫోరం అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

12న అతిపెద్ద స్టడీ అబ్రాడ్ ఫండింగ్ ఎక్స్‌పో

నతెలంగాణ- హైదరాబాద్

భారత దేశంలోనే అతిపెద్ద స్టడీ అబ్రాడ్ ఫండింగ్ ఎక్స్‌పో ఈనెల 12న హైదరాబాద్ బేగంపేటలోని పాత విమా నాశ్రయం రోడ్డుకు సమీపంలో ఉన్న మనోహర్ హెూటల్లో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు జరగనుంది. ఈ ఈవెంట్ని వీ మేక్స్కా లర్స్ భారతదేశపు అతిపెద్ద ఎడ్యుకేషన్ ఫైనాన్స్ ప్లాట్ ఫామ్ నిర్వహించనుంది. వీ మేక్ స్కాలర్స్ 7 సంవత్సరాల క్రితం ఫేస్‌బుక్ గ్రూప్ రూపంలో విదేశాల్లో చదువుకోవడానికి ప్లాన్ చేస్తున్న భారతీయ విద్యార్థులకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో అర్జున్ ఆర్.కృష్ణ అండ్ దామిని మహాజన్ (యూకే ప్రభుత్వ స్కాలర్షిప్ విజేతలు)చే ప్రారంభించబడింది. ఇది ఉన్నత విద్య ఫైనాన్స్ పరిశ్రమలో అగ్రస్థాయిలో ఉంది. వీరు 26,000కు పైగా అంతర్జాతీయ స్కాలర్షిప్లకు యాక్సెస్‌ను అందించే స్కాలర్షిప్ పోర్టల్ను నిర్మించారు.

రాయల్ స్టాగ్ నుంచి కొత్త మ్యూజిక్ ఆల్బమ్...

నతెలంగాణ- హైదరాబాద్

'రాజసంగా జీవించటం' అనే స్ఫూర్తిని సంబరంగా జరుపుకుంటూ సీగ్రామ్స్ రాయల్ స్టాగ్, రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ అనే ఒక వినూత్నమైన మ్యూజికల్ అనుభవాన్ని సమర్పిస్తోంది. ఇది, ట్రెండును అనుసరించటం కాక, ట్రెండును సృష్టించే నిరంతరం మనసును-స్పృశించే అనుభవాలను అన్వేషించే యువతరపు సవ్వడి. ముంబయి లో ఫిబ్రవరి 27న జరిగిన ఒక ప్రత్యేకమైన ప్రీవ్యూలో బ్రాండ్, ఇందులో ఏమేమి లభించనున్నాయో మచ్చుకకు చూపించింది. రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్, సంగీతంలో రెండు భిన్నమైన ధృవాలు- బాలీవుడు మధురగీతాలు మరియు ఉగ్రూతలూపే హిప్-హాప్ లను, ఒక కొత్త సౌండ్‌స్కేప్‌ను సృష్టించేందుకు, అసలైన సంగీతాన్ని తయారు చేసేందుకు, కలిపి ముందుకు తీసుకువచ్చే సాహసాన్ని చేస్తోంది. ఈ బూమ్‌బాక్స్ లో శ్రోతలు ఎంతో అభిమానించిన బాలీవుడు మధుర గీతాలు, బీట్ పుట్టించే హిప్-హాప్‌తో కలుస్తుంది. ఈ మైమరపించే అనుభవాన్ని నిపుణులైన మ్యూజీషియన్ ల సమాగం అందించనుంది. వారిలో బాద్‌షా, అర్మాన్ మలిక్, అమిత్ త్రివేది, స్లో చీతా, నిఖిత గాంధి, బాలీ, ఇపిఆర్, నీతి మోహన్, జస్లీన్ రాయల్, డిజె సుకేతు మరియు డైనో జేమ్స్, మొదలైనవారు ఉంటారు.

సుస్థిర మనుగడ కోసం పర్యావరణ స్పృహ అవసరం

- అంతర్జాతీయ సదస్సులో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్



నవతెలంగాణ-హైదరాబాద్

భావితరాల సుస్థిర మనుగడ కోసం ప్రతిమనిషికీ పర్యా వరణ స్పృహ ఎంతో అవసరమని, పర్యావరణ పరిరక్షణ ఎరుకతో, జీవ వైవిధ్యాన్ని సంరక్షిస్తూ మనుషులు తమ జీవన శైలిని తీర్చిదిద్దుకోవాలని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల, తెలుగు విభాగం నిర్వహిస్తున్న 'తెలుగు సాహిత్యం-పర్యావరణ చైతన్యం' రెండు రోజుల అంతర్జా తీయ సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లా డుతూ.. మన పిల్లల కోసం ఎన్ని ఆస్తులు కూడ బెట్టాం అన్నది ముఖ్యం కాదు, వారు ఆరోగ్యకరంగా జీవించేందుకు నివాసయోగ్యమైన వాతావరణం కల్పిస్తు న్నామా లేదా అన్నది ప్రధానమన్నారు. ఈ రకమైన దార్శ నిక దృష్టితోనే రాష్ట్రంలో 24 శాతం ఉన్న పచ్చదనాన్ని 33% పెంచడానికి సీఎం కేసీఆర్ 2015లో తెలంగాణకు హరితహారం అనే కార్యక్రమాన్ని సంకల్పించారని అన్నారు. 230 కోట్ల మొక్కలు నాటాలన్న లక్ష్యాన్ని ఏడేండ్లలోనే సాధించి ఇవ్వాళ దేశంలో మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. 2021 అటవీ సర్వే నివేదిక ప్రకారం గడచిన రెండు సంవత్సరాలలో దేశంలో అటవీ ప్రాంతం, పచ్చదనం పెంపు పెరిగిందని, దీనిలో రాష్ట్ర భాగస్వామ్యం గణనీయమని అన్నారు. విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ ప్రపంచ దేశాల సరసన నిలబడిన ఏకైక నగరంగా, ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) నుంచి గుర్తింపు పొందిందన్నారు. అజామ్ హాల్, గ్రంథాలయానికి త్వరలోనే పునరుద్ధరిస్తామన్నారు. ఈ కళా శాలకు తొలిసారిగా వస్తున్నానని, డిగ్రీ అడ్మిషన్లలో సిటీ కళాశాల రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో ఉండటం గర్వకారణమన్నారు, ఇలాంటి అపురూప కట్టడాలను కాపాడు కోవలసిన అవసరం ఉందన్నారు.రబీంద్రనాథ్ ఠాగూర్, సర్వేపల్లి రాధాకృష్ణన్, మహమ్మద్ అలీ జిన్నా ప్రసంగిం చిన అజామ్ హాల్, గొప్ప పుస్తక సంపద కలిగిన గ్రంథాలయం అన్నారు. ఈ సంపద పురా వారసత్వ వైభవాన్ని సంతరించుకోవ టానికి అవసరమైన అన్నీ చర్యలు సత్వరమే చేపడతామన్నారు.

సభలో మరో గౌరవ అతిథిగా పాల్గొన్న పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధనా సంస్థ డైరెక్టర్ జనరల్ వాణీ ప్రసాద్ మాట్లాడుతూ..మనిషి దురాశకు, విచ్చలవిడితనానికి మరో నాలుగు భూగోళాలైనా సరిపోవని అన్నారు. కేంద్రం ప్రభుత్వం 'పర్యావరణం కోసం జీవన శైలి' అనే నినాదం తీసుకువచ్చిందన్నారు. డాక్టర్.మామిడి హరికృష్ణ ప్రపంచ జీవావరణ సాహిత్యాన్ని విశ్లేషించారు. పర్యావరణవేత్త దుశర్ల సత్యనారాయణ ప్రపంచానికి చెట్టు అమ్మ వంటిదన్నారు. డాక్టర్.నాగసూరి వేణుగోపాల్ కీలకోపన్యాసం చేశారు. సభకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. బజాజ్ సుల్తానా అధ్యక్షత వహించారు. సదస్సు సంచాలకులు డాక్టర్.కోయి కోటేశ్వర రావు, డాక్టర్.జె.నీరజ సదస్సు సమన్వయం చేయగా సాంకేతిక సదస్సులలో ప్రజాకవులు సుద్దాల అశోక్ తేజ, జయరాజు, అంబటి వెంకన్న, భారతదేశ వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల నుండి విచ్చేసిన ఆచార్యులు బూదాటి వెంకటేశ్వర్లు, కొలక లూరి ఆశాజ్యోతి, సూర్యా ధనంజయ్, సాగి కమలాకర శర్మ, డాక్టర్. లక్ష్మణ్ చక్రవర్తి, డాక్టర్.సీతారాం, డాక్టర్.ఎస్.రఘు, డాక్టర్. మట్టా సంపత్ కుమార్ రెడ్డి, దోరవేటి, కస్తూరి మురళీకృష్ణ, ప్రతాప్ కుమార్ తదితరులు సాహిత్యంలోని వివిధ ప్రక్రియ లలో పర్యావరణ చైతన్యం గురించి పత్ర సమర్పణ చేశారు.

సామాజిక సేవలో యూనియన్ బ్యాంక్

నవతెలంగాణ-సిటీబ్యూరో



సామాజిక సేవలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం పలు కార్యక్రమాలను చేపడుతున్నట్టు బ్యాంకు సికింద్రాబాద్ డీజీఎం జనని పేర్కొ న్నారు. అడ్డగుట్ట, గవర్నమెంట్ ప్రయిమరీ స్కూలులో పిల్లల సౌకర్యార్థం రూ.1.5 లక్షల వ్యయంతో ఫ్యాన్లు, మైక్‌సెట్, ట్యూబ్‌లైట్లు, హులాహుప్ రింగులు విరాళంగా అందజేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో యూనియన్ బ్యాంకు ఈ కార్యక్రమాలను చేపట్టినట్టు జనని తెలిపారు. డిప్యూటీ రీజనల్ హెడ్ చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా స్కూలుకు పై వస్తువులను అందచేసినట్టు చెప్పారు. స్కూలుకు పిల్లలు క్రమం తప్పకుండా హాజరయ్యేలా టీచర్లు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చీఫ్ జనరల్ మేనేజర్ చారి, సీనియర్ మేనేజర్ రోహిణి, మేనేజర్ నాగవేణి, అసిస్టెంట్ మేనేజర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు. స్కూల్ ఇన్‌చార్జి పద్మావతి, టీచర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
కుత్బుల్లాపూర్
శుక్రవారం 10 మార్చి 2023

మనం సైతం ఫౌండేషన్‌కు ఎల్లప్పుడు తోడుగా ఉంటాను

గొట్టిముక్కల పాండురంగారావు



నవతెలంగాణ - కూకట్‌పల్లి

తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఛైర్మెన్ గొట్టిముక్కల పాండురంగరావు, అంధుల సహాయార్థం మనం సైతం ఫౌండేషన్‌కి వ్యవస్థాపకుడు ప్రముఖ నటుడు, రచయిత, దర్శకుడు కాదంబరి కిరణ్‌కు 30వేల రూపాయలు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల పాండురంగరావు మాట్లాడుతూ, మిత్రుడు కాదంబరి కిరణ్ మనం సైతం ఫౌండేషన్ స్థాపించి సేవలు అందించడం అభినందనీయమని, ఫౌండేషన్ ద్వారా సహాయం చేయడం సంతోషకరమని పేర్కొన్నారు.

కాదంబరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కిరణ్ మాట్లాడుతూ, గొట్టిముక్కల పాండు మా యొక్క ఫౌండేషన్ ద్వారా అంధుల కొరకు 30వేల రూపాయలు సహాయం చేయడం చాలా సంతోషకరం అని అన్నారు.

నవీన్ రావును మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు



నవతెలంగాణ - కూకట్‌పల్లి3

తెలంగాణ శాసనమండలి బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీగా నామినేషన్ వేయనున్న సందర్భంగా కుర్మయ్యగారి నవీన్‌రావును ఆయన నివాసంలో, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో, నియోజక వర్గం కార్పొరేటర్లతో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

అధ్వానంగా మేడ్చల్ ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహణ

- రిఫర్ చేసిన కేసుల్లో అన్నీ నార్మల్ డెలివరీలే
- ఇటీవల గర్భిణీ చికిత్స నిమిత్తం వైద్యున్ని నిలదీసిన మీడియా
- 24/7 వైద్య సేవలు ఉత్త ముచ్చటేనా..?



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పట్టణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహణ పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వల్ల సకాలంలో వైద్యం రోగులకు అందక ఎదురవుతున్న ఇక్కట్ల గురించి పెద్ద ఎత్తున దుమారం చెలరేగుతుంది. గతంలో అనేక సందర్భాల్లో సీహెచ్‌సీ ఆస్పత్రికి ప్రసవం కోసం పదుల సంఖ్యలో మహిళలను 108 అత్యవసర వాహనం ద్వారా మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆస్పత్రి వైద్యులు ఏదో ఒక సాకు చూపి నగరంలోని ఆసుపత్రులకు చికిత్స నిమిత్తం రెఫర్ చేసిన సంఘటనలు అనేకమున్నాయి. ఇదిలా ఉంటే రెఫర్ చేసిన కేసులు నగరానికి తీసుకువెళ్తుంటే మార్గమధ్యంలోనే సుఖప్రసవాలు జరిగిన సంఘటనలు అనేకం. ఇదే విషయమై పలుమార్లు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లగా, సదరు వైద్యులను, కిందిస్థాయి స్టాఫ్ నర్స్, నర్సులను హెచ్చరించారు. ఇదిలా ఉంటే గత బుధవారం రాత్రి బాలమణి అనే గర్భిణీ స్త్రీ చికిత్స నిమిత్తం సదరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా, గాంధీ ఆసుపత్రికి రెఫర్ చేశారు. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు సదరు ఆసుపత్రికి వెళ్లి ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా ఎందుకు రెఫర్ చేశారని డ్యూటీలో ఉన్న డాక్టర్‌ను వీడియో చిత్రీకరిస్తూ ప్రశ్నించగా వీడియో ఫోటోలు తీయొద్దని కెమెరాకు చేయి అడ్డం పెట్టగా, నేను వీడియో తీయడం మీరు ఆపలేరని మాకు వీడియో తీసే హక్కు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిందని సమాధానం ఇచ్చారు. ఎంతోమంది నిరుపేద రోగులు రాత్రి సమయంలో మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే అక్కడి వైద్యులు వారికి ఏమీ చూడకుండా గాంధీ ఆసుపత్రికి వెళ్లాలని తెలుపడం సిగ్గుచేటు అన్నారు. నెలనెలా లక్షల జీతాలు చేసుకుంటూ ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు అనేకం వినిపిస్తున్నాయి.

24/7 వైద్య సేవలు ఉత్త ముచ్చటే
ఎర్రం ప్రవీణ్ యాదవ్



ప్రజలకు ఏదైనా రోగమొస్తే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆరోగ్య కేంద్రాలే దిక్కు. ఈ దవాఖానలు 24 గంటలు ట్రీట్మెంట్ చెయ్యాలె. కానీ అది ఉత్త ముచ్చట గానే మిగులుతుంది. కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో సరిపోనూ డాక్టర్లు, సిబ్బంది ఉండి వైద్యం సరిగ్గా అందుతలేదు. రోగులు పుల్లుగా వస్తున్నా వైద్యం చేసేటోళ్లు లేక తిరిగి వెనుకకు పోయే పరిస్థితి ఉంది.రాత్రి వేళ ఎవరికన్న ఏదన్న ఆపద వస్తే అంతే సంగతులు. చాలా చోట్ల రాత్రి ట్రీట్మెంట్ అందుతలేదు. మొత్తానికి పేదోళ్లకు వైద్యం అందని ద్రాక్షగా మారింది. ఓ దిక్కు ఎండలు మండుతుంటే ఆస్పత్రుల్ల మంచినీళ్ల ఉంటలేవు.

ఆధారం లేని ఆరోపణలు చేయడం సిగ్గుచేటు

- కూకట్‌పల్లి బుర్జు కబ్జా చేసి దారి మూసేసిన బీజేపీ నాయకులు
- ఆరోపణలకు గట్టిగా జవాబిచ్చిన డివిజన్ అధ్యక్షుడు సంతోష్, జీ.ఎస్.ప్రభాకర్
- ఆరోపణలు, ప్రత్యారోపణలతో వేడెక్కిన కూకట్‌పల్లి రాజకీయాలు



నవతెలంగాణ - కూకట్‌పల్లి

గత ఆదివారం రోజున కూకట్‌పల్లి కమాన్ (బుర్జు)ను కబ్జా చేశారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించడంతో, దానికి కౌంటర్‌గా కబ్జాలకు పునాదే ఎమ్మెల్యే అంటూ బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ప్రత్యారోపణలు చేయడంతో కూకట్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కూకట్‌పల్లి బీజేపీ నాయకుల తీరు నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుగా ఉందంటూ, కనీసం వార్డు సభ్యులుగా కూడా గెలవని వారు, రెండు సార్లు పోటీ చేసినప్పటికీ డిపాజిట్ సైతం దక్కని కాంతారావు మా ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అంటూ మండిపడ్డారు. అధికార పార్టీపై ప్రెస్ మీట్ పెట్టి కబ్జాలు అక్రమ నిర్మాణాలు అంటూ ఆధారం లేని ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని ప్రెస్‌మీట్ పేరుతో కూర్చున్న నలుగురిలో ముగ్గురి బాగోతాలు కూకట్‌పల్లి ప్రజలకు ఎప్పుడో తెలుసు, అందులో మచ్చుకు కొన్ని ఉదాహరణలు వెల్లడించారు. మేము మా ఎమ్మెల్యే ఏ మతానికి, కులానికి వ్యతిరేకం కాదు. వినాయక చవితి పూజలు, నవరాత్రులు ముగిసిన తరవాత కమాన్ దారిని వదిలితే వాహనాలు రాకపోకలు సాగించే వీలు ఉన్నప్పటికీ కావాలని పూజలు ప్రార్థనలు లేని సమయంలో కూడా రోడ్డును మూసివేసిన విషయం నిజం కాదా. దీనినీ మీ బాషలో ఏమంటరో తెలియదు కానీ కూకట్పల్లి ప్రజలు మాత్రం బీజేపీ వాళ్ళు రోడ్డు కబ్జా చేశారనే అంటున్నారనీ అన్నారు. మీరూ మీ తీరును ప్రజలు గమనిస్తున్నారనీ మీకు తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పటం ఖాయం అంటూ. గొంగట్లో కూర్చొని వెంట్రుకలు ఏరుకున్నట్లుగా మీ తీరు ఉందని ప్రజలే మిమ్మల్ని చూసీ నవ్వుకుంటున్నారనే విషయం గుర్తిస్తే మీకే మంచిదనీ సలహా ఇచ్చారు.



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ప్రశాంతి, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసన్న మర్యాద పూర్వకంగా కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ వారిని శాలువాతో సత్కరించి, మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సబితా జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

-నవతెలంగాణ-దుండిగల్

కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి : ఎన్.శ్రీనివాస్



నవతెలంగాణ-శామీర్‌పేట

మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులకు (నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి) నాలుగు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం శామీర్ పేట మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆయన ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ సత్యనారాయణకు, ఎండీపీఓ వాణి గరుదాస్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల్లో ఉన్న గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు నవంబర్ నుండి జీతాలు ఇవ్వడం లేదని, జీతాలు లేకుండా కార్మికులు ఎలా బ్రతకాలి అని ఆయన ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే జీతం ఇవ్వాలని, లేనిపక్షంలో 13వ తారీకున కలెక్టరేట్‌ను ముట్టడి స్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత కార్మికులపై వివక్షత చూపిస్తున్నామని చెప్పారు. వెంటనే వివక్షత అరికట్టాలని కార్మికులకు జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, అధికారులందరూ, జీతాలు వస్తున్నాయి కానీ దళితులైన గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని అసెంబ్లీలో చెప్పిన పద్ధతిలో పీఆర్సీ 30% ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికుల ఇన్సూరెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 13వ తారీఖున జరుగుతున్న కలెక్టరేట్ ముట్టడిను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టప్ప యాదగిరి, ఆరోగ్యం, బి.లక్ష్మయ్య, లింగయ్య ముత్యాలు, రేణుక, లక్ష్మి, నవనీత, దాదాపు కార్మికులు పాల్గొన్నారు.



సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు బాసరలోని ఆర్‌జీయూకేటీ-ఐఐఐటీ, న్యాక్ మధ్య ఒప్పందం చేసుకున్నారు. గురువారం హైటెక్స్‌లోని న్యాక్‌లో నిర్వహించిన సమావేశంలో న్యాక్ డిజి కే.బిక్షపతి, డైరెక్టర్ శాంతి శ్రీతోపాటు ఆర్‌జీయూకేటీ-ఐఐఐటీ వైస్ ఛాన్సలర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

-నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ పెళ్ళిళ్ల సీజన్లో షగుణ్ క్రింద ఆన్లైన్ ట్రావెల్ : మేక్‌మైట్రిప్

నతెలంగాణ- హైదరాబాద్

ఈ పెళ్ళిళ్ల సీజన్లో షగుణ్ కింద ఆన్ లైన్ ట్రావెల్ ఇవ్వాలనుకుంటున్నారని మేక్‌మైట్రిప్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రాజ్ రిషి సింగ్ అన్నారు. పెళ్ళిళ్ల సీజన్ తాము ఆన్లైన్ బహుమతి కార్డ్స్ అమ్మకం మధ్య సంబంధాన్ని ప్రత్యక్షంగా చూశామన్నారు. పెరుగుతున్నకొద్దీ, ప్రజలు అనుభవాలను బహుమతిగా ఇవ్వాలని కోరుకుంటు న్నారని, ఇది గత కాలంలో కేవలం డబ్బులు, బంగారమే ఎంపికగా ఉన్నదాని నుంచి మార్పు అన్నారు. తాము వినియోగదారుల అవసరాలను చేసుకోడానికి సర్వే నిర్వహించామన్నారు. రెండు విశిష్టమైన బృందాలు పైకి వచ్చాయన్నారు. 45-55 సంవత్సరాల మధ్య ఉండే హై-ఫ్లైయింగ్ ఎక్సిక్యూటివ్స్, వారి స్నేహితులకి, బంధువులకి గుర్తుండిపోయేదేదైనా బహూకరించాలనే ఆసక్తితో ఉన్నారన్నారు. దీంతో పోల్చితే బాగా చిన్నవారైన బృందం 30-45 సంవత్సరాల మధ్య వారు, ఆలోచనాత్మకంగా, ట్రెండీగా ఉండేదేదైనా బహూకరించాలని కోరుకుంటున్నారన్నారు. ఈ రెండు వర్గాలకి ఆన్లైన్ పెళ్ళి కానుకగా బిల్కి సరిపడే రూపంలో ట్రావెల్ షగుణ్ వచ్చిందన్నారు. ఆసక్తికరంగా, బాగా అమ్ముడయిన డినామినేషన్ కార్డ్ రూ.10,000లది, దీన్ని అనుసరించి రూ. 5,000లు, రూ. 1,000లు ఉన్నాయన్నారు.

ఈనెల 24న థియేటర్లలోకి జాన్ విక్ చాప్టర్ 4

నతెలంగాణ- హైదరాబాద్

ఎట్టకేలకు నిరీక్షణ ముగిసింది. థియేట ర్లలోకి 2023 మార్చి 24న విడుదల కానున్న మెగా-బ్లాక్ బస్టర్ కోసం అభిమానులు సిద్ధంగా ఉండవచ్చు. బిగ్-టిక్కెట్ ఫ్రాంచైజీగా ఉన్న లయన్స్ గేట్, జాన్ విక్ నటించిన గ్లోబల్ ఐకాన్ కీను రీవ్స్ కొత్త అధ్యాయంతో తిరిగి వచ్చారు. మొదటి మూడు చిత్రాల విజయం తర్వాత, జాన్ విక్ అలియాస్ బూగీమాన్ జాన్ విక్ చాప్టర్ 4తో తన శత్రువులపై అల్లకల్లోలపు విధ్వంసపు దాడిని సృష్టించేందుకు సిద్ధంగా ఉన్న కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాడు. కొత్త అధ్యాయానికి సంబంధించికీను రీవ్స్ తన ఉత్సాహాన్ని పంచుకుంటూ.. తాము మునుపటి జాన్ విక్ చిత్రాల ప్రపంచ నిర్మాణాన్ని చాలా సరదాగా, ఊహించని పరిణామాలతో, పాత్రలతో విస్తరించామ న్నారు. తాము జాన్ విక్ యాక్షన్ కొత్త స్థాయిలకు తీసుకువెళ్లేందుకు నూతన ఆయుధాలను, మజిల్ కార్లతో తిరిగి వచ్చామన్నారు. లయన్స్ గేట్, పీవీఆర్ పిక్చర్స్ భారతదేశంలో జాన్ విక్: చాప్టర్ 4ని ఈనెల 24న థియేటర్లలో విడుదల చేస్తాయన్నారు.

అల్లూరి సీతారామరాజు అడుగుజాడలో యువత నడవాలి

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అడుగు జాడలో యువత నడవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి ఉత్సవాలలో భాగంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయనతో పాటు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగ రావు లు ముఖ్య అతిథులుగా హాజరై 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సన్నదం కోసం పరీక్షల కిట్ (జామెట్రీ బాక్స్,ప్యాడ్, పెన్నులు) అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. 22 ఏళ్ల చిన్న వయసుల్లోనే మన్యం ప్రజలను కలుపుకుని బ్రిటీషు పాలనను ఎదిరించిన గొప్ప యోధుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి ఉత్సవాలలో భాగంగా 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సన్నదం కోసం పరీక్షల కిట్ (జామెట్రీ బాక్స్,ప్యాడ్, పెన్నులు) అందించడం చాలా గొప్ప విషయమన్నారు. విద్యార్థులు ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు సమాజం కు మరింత మంచి పేరు తీసుకురావాలన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించి , ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విద్య సాగర్, మాదాపూర్ డివిజన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార స్వామి, దానయ్య, అనిల్, జుబెద , క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు, క్షత్రియ యూత్ ఫౌండేషన్ సుధీర్ వర్మ, రాంబాబు రాజు, కృష్ణం రాజు, నరసింహ రాజు, కిరణ్, బుచ్చి రాజు, శ్రీపతి, వినయ్ వర్మ, సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఖవాజ శతకం

- తొలి రోజు ఆసీస్‌దే ఆధిపత్యం
- ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 255/4

ఆసీస్, భారత్ నాల్గో టెస్టు తొలి రోజు

ఎట్టకేలకు అందివచ్చిన ఫ్లాట్ వికెట్‌పై కంగారూలు కంగారు లేకుండా పరుగులు పిండుకున్నారు. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 255/4తో పటిష్ట స్థితిలో నిలిచింది. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజ (104 బ్యాటింగ్) అజేయ శతకంతో కదం తొక్కగా.. కామెరూన్ గ్రీన్ (49 బ్యాటింగ్) ధనాధన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. మహ్మద్ షమి (2/65) రెండు వికెట్లకు తోడు అశ్విన్, జడేజా మాయ చేసినా.. తొలి రోజు ఆస్ట్రేలియా ఆధిపత్యం కనిపించింది.

నవతెలంగాణ-అహ్మదాబాద్


సహనం ఫలించె : శతక బాదిన ఉస్మాన్ ఖవాజ (104 నాటౌట్)

భారత్‌లో రెండు పర్యటనలు. ఎనిమిది టెస్టుల్లో బెంచ్‌కు పరిమితమై డ్రింక్స్ మోసుకెళ్లిన ఉస్మాన్ ఖవాజ.. చివరగా అందివచ్చిన అవకాశాన్ని రెండు చేతులా సద్వినియోగం చేసుకున్నాడు. భారత్‌పై అహ్మదాబాద్ టెస్టులో అజేయ శతకంతో చెలరేగాడు. బౌలర్లపై ఎదురుదాడి చేయాలనే ఈగోను దూరం పెట్టిన ఖవాజ (104 బ్యాటింగ్, 251 బంతుల్లో 15 ఫోర్లు) సంప్రదాయ ఇన్నింగ్స్‌తో సెంచరీ కొట్టాడు. కామెరూన్ గ్రీన్ (49 నాటౌట్, 64 బంతుల్లో 8 ఫోర్లు), ట్రావిశ్ హెడ్ (32), స్టీవ్ స్మిత్ (38) సైతం రాణించటంతో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 255/4తో భారీ స్కోరు దిశగా సాగుతోంది. భారత బౌలర్లలో మహ్మద్ షమి (2/65) రాణించాడు. ఐదో వికెట్‌కు 19.2 ఓవర్లలో 85 పరుగులు జోడించిన ఖవాజ, కామెరూన్ జోడీ.. చివరి సెషన్లో ఆసీస్ పరం చేసింది!.

తొలి సెషన్ : ఆసీస్ ఓపెనర్ల మెరుపులు

టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. సిరీస్‌లో టాస్ నెగ్గిన జట్టు మ్యాచ్ నెగ్గిన సంప్రదాయం లేదు. అయినా, ఆసీస్ తొలుత బ్యాటింగ్‌కు మొగ్గుచూపించింది. ఓపెనర్లు ట్రావిశ్ హెడ్ (32, 44 బంతుల్లో 7 ఫోర్లు), ఉస్మాన్ ఖవాజ (00) తొలి వికెట్‌కు శుభారంభం అందించారు. ఇండోర్ ఊపులో ఉన్న ట్రావిశ్ హెడ్.. ఆరంభం నుంచీ దూకుడుగా ఆడేందుకు మొగ్గు చూపాడు. మరో ఎండ్‌లో ఉస్మాన్ ఖవాజ ఎంతో సహనంగా బ్యాటింగ్ చేశాడు. ఏడు ఫోర్లతో మెరిసిన ట్రావిశ్ హెడ్..తొలి గంట ఆసీస్ పరం చేశాడు. ఓపెనర్లు రాణించటంతో డ్రింక్స్ విరామానికి ఆస్ట్రేలియా 56/0తో మంచి స్థితిలో నిలిచింది. కొత్త బంతితో 14 ఓవర్లు సంధించినా భారత్‌కు వికెట్ బ్రేక్ లభించలేదు. విరామం అనంతరం భారత్ రేసులోకి వచ్చింది. ఆఫ్ స్పిన్నర్ అశ్విన్ వలలో చిక్కుకున్న ట్రావిశ్ హెడ్.. పెవిలియన్‌కు చేరుకున్నాడు. తక్కువ ఎత్తులో వచ్చిన క్యాచ్‌ను ఒడిసిపట్టుకున్న జడేజా.. ఆసీస్ ఓపెనింగ్ భాగస్వామ్యానికి తెరదించాడు. ఫామ్‌లో ఉన్న నం.3 బ్యాటర్ మార్నస్ లబుషేన్ (3) ఎంతోసేపు క్రీజులో నిలువలేదు. అద్భుతమైన బంతితో దూసుకొచ్చిన మహ్మద్ షమి.. లబుషేన్ వికెట్‌ను గాల్లో గిరాటేశాడు. ఆఫ్ సైడ్ పడిన బంతి సీమ్ ప్రభావంతో లబుషేన్ బ్యాట్, ప్యాడ్ మధ్య గ్యాప్‌లోకి దూసుకెళ్లి లెగ్ వికెట్‌ను గిరాటేసింది. రెండు వరుస వికెట్లతో మ్యాచ్ మళ్లీ సమతూకంలోకి వచ్చింది. లంచ్ విరామానికి ఆస్ట్రేలియా 75/2తో నిలిచింది. ఓపెనర్ ఖవాజ, కెప్టెన్ స్మిత్ క్రీజులో నిలిచారు. ఈ సెషన్‌లో ఆస్ట్రేలియా రెండు వికెట్లు కోల్పోయి 29 ఓవర్లలో 75 పరుగులు చేసింది.

రెండో సెషన్ : ఖవాజ, స్మిత్ అడ్డుగోడ

లంచ్ విరామం అనంతరం భారత్ మరింత ఉత్సాహంగా వికెట్ల వేట సాగిస్తుందని అనుకుంటే.. పరిస్థితి పూర్తి భిన్నంగా సాగింది. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజతో కలిసి కెప్టెన్ స్టీవ్ స్మిత్ (38, 135 బంతుల్లో 3 ఫోర్లు) భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచాడు. క్రీజులో నిలబడి వికెట్లకు అడ్డుగోడ కట్టిన స్మిత్.. ఖవాజకు గొప్ప సహకారం అందించాడు. స్మిత్ బౌలర్లను విసిగించగా ఖవాజ తెలివిగా పరుగులు రాబట్టాడు. రెండో సెషన్ డ్రింక్స్ విరామ సమయానికి ఆసీస్ 110/2తో మెరుగ్గా నిలిచింది. ఆ తర్వాత సైతం స్మిత్, ఖవాజ డిఫెన్స్‌ను భారత బౌలర్లు ఛేదించలేదు. 9 ఫోర్ల సాయంతో 146 బంతుల్లో 50 పరుగులు పూర్తి చేసిన ఖవాజ ఆస్ట్రేలియా శిబిరంలో ఆత్మవిశ్వాసం నింపాడు. ఖవాజ, స్మిత్ జోడీ మూడో వికెట్‌కు 79 పరుగులు జోడించింది. రెండో సెషన్‌లో భారత్‌కు వికెట్ నిరాకరించిన ఈ జోడీ.. ఆసీస్‌ను భారీ స్కోరు దిశగా నడిపించింది. టీ విరామ సమయానికి ఆస్ట్రేలియా 149/2తో పటిష్టంగా కనిపించింది. ఈ సెషన్‌లో ఆస్ట్రేలియా వికెట్ నష్టపోకుండా 33 ఓవర్లలో 74 పరుగులు చేసింది.


లబుషేన్ వికెట్ తీసిన ఆనందంలో షమి

మూడో సెషన్ :

తొలి రోజు ఆట భారత్ చేజారుతున్న తరుణంలో టీమ్ ఇండియా పుంజుకుంది. మూడో సెషన్ ఆరంభంలోనే రెండు వికెట్లు నేలకూల్చింది. స్టీవ్ స్మిత్ ఆత్మవిశ్వాసంతో ఆడుతుండగా.. రవీంద్ర జడేజా ఓ సాధారణ బంతితో అతడికి కథకు ముగింపు పలికాడు. ఫోర్త్ వికెట్ దిశగా వెళ్తోన్న బంతిని అడ్డంగా ఆడేందుకు ప్రయత్నించిన స్మిత్ బంతిని ప్యాడ్‌పైకి ఆడుకున్నాడు. ఫలితంగా బంతి వికెట్లను ముద్దాడింది. దీంతో స్టీవ్ స్మిత్ ఇన్నింగ్స్ అనూహ్యంగా ముగిసింది. పీటర్ హ్యాండ్స్‌కాంబ్ (17, 27 బంతుల్లో 3 ఫోర్లు)ను మహ్మద్ షమి మ్యాజిక్ బాల్‌తో సాగనంపాడు. లెగ్ సైడ్ ప్రణాళికతో ఆడుతున్న పీటర్ హ్యాండ్స్‌కాంబ్ డిఫెన్స్‌ను మహ్మద్ షమి ఛేదించాడు. అతడి వికెట్లను కూల్చేశాడు. దీంతో 170 పరుగుల వద్ద ఆస్ట్రేలియా నాల్గో వికెట్ కోల్పోయింది.

తొలి రోజు ఆట చివరి 15 ఓవర్లలో ఆస్ట్రేలియా పట్టు సాధించింది. డ్రింక్స్ విరామం అనంతరం భారత బౌలర్లు వికెట్ల వేటలో విఫలమయ్యారు. ఇదే సమయంలో కామెరూన్ గ్రీన్, ఉస్మాన్ ఖవాజ పరుగుల వరద పారించారు. కామెరూన్ గ్రీన్ దూకుడుగా బౌండరీలు రాబట్టగా.. ఖవాజ క్లాస్ షో కొనసాగించాడు. షమి వేసిన తొలి రోజు ఆఖరు ఓవర్లో బౌండరీ బాదిన ఖవాజ.. 246 బంతుల్లో శతకం సాధించాడు. సిరీస్‌లో ఆసీస్ తరపున నమోదైన ఏకైక సెంచరీ ఇన్నింగ్స్ ఇదే కావటం విశేషం. చివరి సెషన్లో 2 వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా 28 ఓవర్లలోనే 106 పరుగులు పిండుకుంది.

స్కోరు వివరాలు :

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : ట్రావిశ్ హెడ్ (సి) జడేజా (బి) అశ్విన్ 32, ఉస్మాన్ ఖవాజ బ్యాటింగ్ 104, మార్నస్ లబుషేన్ (బి) షమి 3, స్టీవ్ స్మిత్ (బి) జడేజా 38, పీటర్ హ్యాండ్స్‌కాంబ్ (బి) షమి 17, కామెరూన్ గ్రీన్ బ్యాటింగ్ 49, ఎక్స్‌ట్రాలు : 12, **మొత్తం : (90 ఓవర్లలో 4 వికెట్లకు) 255.**

వికెట్ల పతనం : 1-61, 2-72, 3-151 , 4-170,

బౌలింగ్ : మహ్మద్ షమి 17-2-65-2, ఉమేశ్ యాదవ్ 15-2-58-0, రవిచంద్రన్ అశ్విన్ 25-8-57-1, రవీంద్ర జడేజా 20-2-49-1, అక్షర్ పటేల్ 12-4-14-0, శ్రేయస్ అయ్యర్ 1-0-2-0.


భారత్, ఆసీస్ జట్ల కెప్టెన్లతో ఇరు దేశాల ప్రధాన మంత్రులు

75 వసంతాల మైత్రీ సంబురం

భారత్, ఆస్ట్రేలియా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ చివరి టెస్టుకు ఇరు దేశాల ప్రధానమంత్రులు హాజరయ్యారు. భారత ప్రధాని నరెంద్ర మోడీ, ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంటోని ఆల్బనీస్‌లు అహ్మదాబాద్‌లోని మోతెరా స్టేడియంలో సందడి చేశారు. భారత్, ఆస్ట్రేలియా క్రికెట్ స్నేహ బంధానికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా.. 75 ఏండ్ల క్రికెట్ మైత్రిని ఇద్దరు ప్రధానులు సెలబ్రేట్ చేశారు. బాహుబలి స్టేడియంలో ల్యాప్ ఆఫ్ హానర్ తీసుకున్న మోడీ, ఆంటోనిలు.. టాస్‌కు ముందు ఇరు జట్ల కెప్టెన్లను క్యాప్‌లు అందజేశారు. భారత కెప్టెన్ రోహిత్ శర్మకు ప్రధాని మోడీ టోపీ అందివ్వగా.. తాత్కాలిక కెప్టెన్ స్టీవ్ స్మిత్‌కు ఆ దేశ ప్రధాని ఆంటోని బ్యాగీ గ్రీన్ టోపీ అందించారు. అనంతరం ఇరువురు ప్రధానులు ఇరు జట్ల ఆటగాళ్లను పరిచయం చేసుకున్నారు. భారత్, ఆస్ట్రేలియా ప్రధాన మంత్రుల రాకతో నాల్గో టెస్టు మ్యాచ్ టాస్ కాస్త ఆలస్యమైంది. గ్రామీ అవార్డు గ్రహీత ఇండో అమెరికన్ గాయకుడు ఫాల్గుణి షా పలు పాపులర్ గీతాలను ఆలపించగా, స్థానిక కళాకారులు సంప్రదాయ నృత్యాలతో అలరించారు. బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనిని సత్కరించగా, భారత ప్రధాన మంత్రి నరెంద్ర మోడిని బీసీసీఐ కార్యదర్శి, కేంద్ర మంత్రి అమిత్ షా కుమారుడు జై షా సన్మానించారు. కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, బీసీసీఐ ఆఫీస్ బేరర్లు, గుజరాత్ క్రికెట్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తొలి సెమీస్ డ్రా

- హైదరాబాద్ 0, ఎటికె మోహన్ బగాన్ 0
- ఇండియన్ సూపర్ లీగ్ 2023



నవతెలంగాణ, హైదరాబాద్ : ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్‌ఎల్) 2023 రెండో సెమీఫైనల్ తొలి అంచె పోరు డ్రాగా ముగిసింది. డిఫెన్స్‌లో అగ్ర జట్లు హైదరాబాద్ ఎఫ్‌సీ, ఎటికె మోహన్ బగాన్‌లు ప్రత్యర్థులకు గోల్ ఇచ్చేందుకు నిరాకరించాయి. ఆద్యంతం ఉత్కంఠగా సాగిన తొలి అంచె సెమీఫైనల్ పోరులో గోల్ నమోదు కాకపోవటంతో 0-0తో మ్యాచ్ డ్రాగా ముగిసింది. మ్యాచ్‌లో 51 శాతం బంతిని నియంత్రించిన హైదరాబాద్ ఎఫ్‌సీ.. ఎదురుదాడిలో రెచ్చిపోయింది. ఏకంగా 14 సార్లు ఎటికె మోహన్ బగాన్ గోల్ పోస్ట్‌పై దాడి చేసింది. ప్రథమార్థంలో స్టార్ ఆటగాడు ఒగ్బాచే లేకపోయినా హైదరాబాద్ గోల్ దిశగా దూసుకెళ్లింది. ద్వితీయార్థం ఆట 60వ నిమిషంలో ఒగ్బాచే మైదానంలోకి రావటంతో హైదరాబాద్ ఎఫ్‌సీ గోల్ ఆశలు చిగురించాయి. కానీ బాక్స్ లోపల బంతిని అందుకునేందుకు ఒగ్బాచే ఇబ్బంది పడ్డాడు. అతడికి సరైన పాస్ ఇవ్వటంలో సహచరులు సైతం విఫలమయ్యారు. దీంతో 90 నిమిషాల పూర్తి ఆటకు తోడు ఐదు నిమిషాల అదనపు సమయంలోనూ ఇరు జట్లు గోల్ చేయటంలో విఫలమయ్యాయి. దీంతో మార్చి 13న కోల్‌కతలో జరుగనున్న రెండో అంచె సెమీఫైనల్ పోరు ఇరు జట్లకు నాకౌట్‌గా మారనుంది. ఇండియన్ సూపర్ లీగ్‌లో సెమీఫైనల్లో రెండు సార్లు తలపడాల్సి ఉంటుంది. రెండు మ్యాచుల అనంతరం గోల్స్ వ్యత్యాసంతో మెరుగైన జట్టు ఫైనల్‌కు చేరుతుంది. తొలి అంచె సెమీఫైనల్లో ఏ జట్టుకూ ఆధిక్యం లభించలేదు. దీంతో రెండో సెమీఫైనల్లోనే ఫైనల్స్ బెర్త్ ఖరారు కానుంది.

టెన్నిస్‌లో సదాశివ సత్తా



హైదరాబాద్ : 70 ఏండ్ల వయసులో రాకెట్ పట్టి, కోర్టులో పాదరసంలా కదులుతూ విజయాలు సాధిస్తున్నారు సదాశివ రెడ్డి. ఆల్ ఇండియా టెన్నిస్ టోర్నీల్లో సత్తా చాటుతున్న సి.సదాశివ రెడ్డి ఇటీవల ముగిసిన హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో పతకం సాధించాడు. మెన్స్ డబుల్స్ (70 ప్లస్ విభాగం)లో వి రామ్మోహన్ రావుతో కలిసి మెడల్ సొంతం చేసుకున్నారు. ఏడు పదుల వయసులో ఆల్ ఇండియా స్థాయిలో సుమారు 20 టోర్నీల్లో పోటీపడిన సదాశివ రెడ్డి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. కెపిహెచ్‌బిలో రెండు టెన్నిస్ కోర్టులను ఏర్పాటు చేసిన సదాశివ రెడ్డి యువత క్రీడల్లో రాణించేందుకు తగిన ప్రోత్సాహం అందిస్తున్నారు. సదాశివ రెడ్డి, రామ్మోహన్‌రావులను హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ సంఘం అధ్యక్షులు నంద్యాల నర్సింహారెడ్డి అభినందించారు.

నవచిత్రం

ఆ బడ్జెట్‌తో 10 సినిమాలు తీస్తా..

ఆస్కార్ కోసం ఆర్‌ఆర్‌ఆర్ రూ.80 కోట్ల బడ్జెట్




తమ్మారెడ్డి భరద్వాజ

ఆస్కార్.. ప్రపంచ వ్యాప్తంగా అందరూ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే అవార్డు. అయితే ఈ అవార్డుని సొంతం చేసుకోవాలంటే కేవలం ప్రతిభ మాత్రమే సరిపోదు. కనీసం వంద కోట్లు ఖర్చు పెట్టాల్సిందేనని 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమా చెప్పకనే చెప్పింది. విదేశాల్లో ప్రమోషన్ల కోసం 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్ర బృందం ఇప్పటి వరకు దాదాపు 80 కోట్ల రూపాయలను వెచ్చించింది. అంతేకాదు టీమ్ మొత్తం మూడు నెలల విలువైన సమయాన్ని ప్రమోషన్ల కోసం కేటాయించింది. 'గోల్డెన్ గ్లోబ్, 'హాలీవుడ్ క్రిటిక్స్ ఛాయిస్' వంటి పురస్కారాలను దక్కించుకుని ఆస్కార్ బరిలో గట్టి పోటీలో ఉంది. ఈనెల 13న ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న తరుణంలో ఆస్కార్ కోసం 'ఆర్‌ఆర్‌ఆర్' ఖర్చు పెట్టిన బడ్జెట్‌తో కనీసం 10 సినిమాలు తీసి, ముఖాన కొడతానని దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఘాటుగా స్పందించిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్‌మీడియాలో దుమారం రేపుతున్నాయి. ఆస్కార్ వస్తే చరిత్రే.. రాకపోతే రూ.80 కోట్లు వృథా అయినట్టే కదా అని కొంతమంది వాదిస్తుంటే, తెలుగు సినిమా సత్తా విశ్వవ్యాప్తంగా 'ఆర్‌ఆర్‌ఆర్'తో మరోమారు తెలిసింది. అంతేకాదు హాలీవుడ్ సంస్థలు మన సినిమాల్లో పెట్టుబడులు పెట్టడానికి 'ఆర్‌ఆర్‌ఆర్' తలుపులు తెరిచిందని మరికొంతమంది సామాజిక మాధ్యమాల వేదికగా వాదిస్తున్నారు.

అలరిస్తున్న తెలుసా..తెలుసా


మంచు లక్ష్మీ


మంచు మోహన్‌బాబు, మంచు లక్ష్మీ ప్రసన్న కలిసి నటించిన తొలి చిత్రం 'అగ్ని నక్షత్రం'. వంశీకృష్ణ మళ్ల దర్శకత్వం వహించారు. లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్, మంచు ఎంటర్‌టైన్స్‌మెంట్స్ బ్యానర్లపై మంచు మోహన్ బాబు, మంచు లక్ష్మీ నిర్మించిన ఈ సినిమాలోని 'తెలుసా తెలుసా...' పాటను ఉమెన్స్ డే సందర్భంగా అగ్ర నాయిక సమంత సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ పాటలో లక్ష్మీ ప్రసన్నతో పాటు ఆమె తనయ విద్యా నిర్వాణ మంచు కూడా కనువిందు చేయడం విశేషం. త్వరలో ఈ చిత్ర విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు. ప్రముఖ మలయాళ నటుడు సిద్ధిక్, విశ్వంత్, చైత్ర శుక్లతో పాటు భారీ తారాగణంతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి సంగీతం - అచ్చు రాజమణి, సినిమాటోగ్రఫీ-గోకుల్ భారతి, ఎడిటర్-మధు రెడ్డి.


వి.వి.వినాయక్, కిరణ్ అబ్బవరం

సరికొత్త లవ్, యాక్షన్ డ్రామా..

కిరణ్ అబ్బవరం హీరోగా శివం సెల్యులాయిడ్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం:2గా ఒక సరికొత్త లవ్ యాక్షన్ డ్రామా రూపొందనుంది. ఈ చిత్రం ద్వారా విశ్వకరుణ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్ర ప్రారంభోత్సవం గురువారం రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరిగింది. హీరోపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు వి.వి.వినాయక్ క్లాప్ కొట్టగా, నిర్మాతలు సురేష్ బాబు, ఎ.ఎం.రత్నం కెమెరా స్విచాన్ చేశారు. ఈ కార్యక్రమానికి నిర్మాతలు కె.ఎస్.రామారావు, జెమిని కిరణ్, శిరీష్, వల్లభనేని వంశీ, నల్లమలపు బుజ్జి, రామ్ తాళ్లూరి, దామోదరప్రసాద్, కె.కె. రాధామోహన్, బెక్కెం వేణుగోపాల్, ప్రసన్న కుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ తదితరులు అతిథులుగా హాజరై, సినిమా విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ నెలలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఇతర వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని నిర్మాతలు తెలియజేశారు. ఈ చిత్రానికి నిర్మాతలు: రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సహ నిర్మాతలు: బి.సురేష్ రెడ్డి, సంతోష్, సంగీతం: సామ్ సిఎస్, ప్రొడక్షన్ డిజైనర్: రవీందర్, డీఓపీ: విశ్వాస్ డానియేల్, ఎడిటర్: ప్రవీణ్ కె.ఎల్.

బాలీవుడ్ దర్శకుడు, నటుడు సతీష్ కౌశిక్ కన్నుమూత


సతీష్ కౌశిక్

ప్రముఖ నటుడు, దర్శకుడు సతీష్ కౌశిక్ (66) కన్నుమూశారు. హోలీ వేడుకల కోసం ఢిల్లీలో ఉన్న స్నేహితుడు జావేద్ అక్తర్ ఇంటికి వెళ్ళిన ఆయన గురువారం తెల్లవారు జామున గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంట్లో నలతగా అనిపించడంతో డ్రైవర్‌తో కలిసి కారులో ఆస్పత్రికి బయలుదేరారు. అయితే ఆయన మార్గం మధ్యలోనే గుండెపోటుతో మృతిచెందినట్లు సన్నిహితులు తెలిపారు. 'రూప్‌కీ రాణీ చోరోస్ కా రాజా', 'ప్రేమ్', 'తేరే నామ్', 'షాదీ సే పెహ్లే' వంటి చిత్రాలకు సతీష్ దర్శకత్వం వహించారు. 'ఉత్సవ్', 'సాగర్', 'మిస్టర్ ఇండియా', 'రాజాజీ', 'బాఘీ 3' వంటి తదితర ఎన్నో చిత్రాల్లో ఆయన కీలక పాత్రలు పోషించి, నటుడిగానూ మెప్పించారు. సతీష్ కౌశిక్ అకాల మృతి పట్ల పలువురు బాలీవుడ్ సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

నీతో ఈ గడిచిన కాలం..


నాగశౌర్య, మాళవిక నాయర్

'ఊహలు గుసగుసలాడే', 'జ్యో అచ్యుతానంద' వంటి సూపర్ హిట్ సినిమాల తర్వాత నాగ శౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ ఫీల్ గుడ్ రొమాంటిక్ ఫిల్మ్‌లో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. టీజీ విశ్వ ప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈనెల 17న ఈ చిత్రం థియేటర్లలో భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'కనుల చాటు మేఘమా' పాట, టైటిల్ సాంగ్ విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి మూడో పాట విడుదలైంది. గురువారం సాయంత్రం మేకర్స్ విడుదల చేసిన 'నీతో ఈ గడిచిన కాలం' అనే పాట 'కనుల చాటు మేఘమా', 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి' టైటిల్ సాంగ్ తరహాలోనే వినసొంపుగా, వినగానే నచ్చేలా ఉంది. 'ఊహలు గుసగుసలాడే', 'జ్యో అచ్యుతానంద' చిత్రాలలోని మెలోడీ పాటలు ఎంతలా ఆకట్టుకున్నాయో.. ఈ చిత్రం నుంచి విడుదలవుతున్న ఒక్కో పాట అంతకుమించి అనేలా ఉన్నాయి. మెలోడీలను స్వరపరచడంలో కళ్యాణి మాలిక్‌ది ప్రత్యేక శైలి అని ఈ పాటతో మరోసారి రుజువు చేసుకున్నారు. ఈ పాటకు భాస్కర భట్ల రవికుమార్ అద్భుతమైన సాహిత్యం అందించారు.

'నీతో ఈ గడిచిన కాలం.. నడిచిన దూరం ఎంతో ఇష్టం చెవిలో చెప్పే కబురులు అన్నీ ఇష్టం ఇష్టం ఇష్టం" అంటూ సాగిన పాటలోని ప్రతి వాక్యం ఆకట్టుకుంటోంది. గాయని గీతామాధురితో కలిసి కళ్యాణి మాలిక్ ఈ పాటను ఎంతో అందంగా ఆలపించారు. పాటలోని వాక్యాల మాదిరిగానే ఈ పాట వెన్నెల్లో గోదారిలా ఉంది. నాయకా నాయికలకు ఒకరిపై ఒకరికున్న ఇష్టాన్ని, ప్రేమని తెలిపేలా సాగిన ఈ సాంగ్ లిరికల్ వీడియో ఎంతగానో ఆకట్టుకుంటోంది. హీరో, హీరోయిన్ల కెమిస్ట్రీ, విజువల్స్ కట్టిపడేస్తున్నాయి. పాట ఎంత అందంగా ఉందో.. లిరికల్ వీడియోలోని ప్రతి ఫ్రేమ్ అంత అందంగా ఉన్నాయి. ఈ పాటకు రఘు మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు.

- మేకర్స్

భిన్న కాన్సెప్ట్‌తో మూడో కన్ను


సాయికుమార్

సెవెన్ స్టార్ క్రియేషన్స్, ఆడియన్స్ పల్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సునీత రాజేందర్, 'ప్లాన్ బి' డైరెక్టర్ కె.వి.రాజమహి నిర్మిస్తున్న చిత్రం 'మూడో కన్ను'. అమెరికాలో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ ఆంథాలజీ చిత్రం ద్వారా నలుగురు కొత్త దర్శకులు సూరత్ రాంబాబు, కె బ్రహ్మయ్య ఆచార్య, కృష్ణమోహన్, మావిటి సాయి సురేంద్రబాబు పరిచయం అవుతున్నారు. ఈ కథలో ప్రధాన పాత్ర పోషించిన సాయికుమార్ మాట్లాడుతూ, 'నాలుగు కథలు, నలుగురు దర్శకులు, కొత్త వాళ్లను ఎంకరేజ్ చేయడానికి ఈ సినిమా చేస్తున్నాను' అని చెప్పారు. 'కథ అత్యంత ఉత్కంఠ భరితంగా ఉంటుంది. ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది' అని మరో ప్రధాన పాత్ర చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలుగు ఫిలిం దర్శకుల సంఘం అధ్యక్షుల కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ, 'ఫస్ట్ టైం తెలుగు ఫిలిం చరిత్రలో మా యూనియన్‌లో మెంబర్ షిప్ ఉన్న నలుగురు కొత్త దర్శకులను ఇంట్రడ్యూస్ చేస్తున్న మా మెంబెర్ దర్శకుడు కె.వి రాజమహికి ధన్యవాదాలు. ఈ చిత్రంలో నేను కూడా భాగమైనందుకు ఆనందంగా ఉంది' అని తెలిపారు. నిర్మాతలు కె.వి రాజమహి, సునీత రాజేందర్ మాట్లాడుతూ,'డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నాం. షూటింగ్ పూర్తయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్‌లో ఉన్న మా చిత్రాన్ని ఏప్రిల్‌లో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.